nindam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, నవంబర్ 18, 2025 | సంపుటి - 22 | సంచిక 57 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## నినాదం చూసి.. మిస్ యూజ్ చేసి

### ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లై డిటి, సిబ్బంది.. డీలర్ ను రూ 30వేలు డిమాండ్






**ఇల్లందు, నవంబర్ 17(నినాదం):**

'నినాదం' సమాచారాన్ని స్వార్థానికి వాడుకున్న ఓ అధికారిని తన వక్రబుద్ధి ప్రమాదంలో పడేసింది. పత్రికలో వచ్చిన వరుసకథనాలను ఆసరాగా చేసుకుని పైసలు దండుకోవాలనుకున్న సదరు అధికారులు ఏసిబీకి చిక్కి జైలు పాలయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం,ఇల్లందులో జరిగిన ఈ ఘటన స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.

వివరాలు 12

### తెలంగాణలో పౌష్టికాహార లోపం..

## నిర్మూలించడమే లక్ష్యం

- చిన్నారులను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ ధ్యేయం
- అంగన్వాడీ కేంద్రాలపై నమ్మకం కలిగేలా పని చేయాలే
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

2



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):**

పేదరికంలో ఉన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం బలమైన ఆహారం అందించడానికి చర్యలు తీసు కుంటుందని, చిన్నపిల్లలను దేవుళ్లతో సమానంగా చూసు కోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహి ళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

## కలెక్టర్ సాబ్.. ఏ క్యా హై?

- డబుల్ డ్రామాలు !
- రూ.400 కోట్ల ప్రాజెక్ట్
- 3500 లబ్ధిదారులు.. పదివేల ఓటర్లు

- అమ్ముకొని, కిరాయికి ఇచ్చి.. తాళాలు వేసి
- 80% లబ్ధిదారులు పట్టణంలో నివాసం
- ప్రజావాణి చుట్టూ ఇల్లు లేని నిరుపేదలు
- ఎమ్మెల్యే తీరుపట్ల పట్టణ ప్రజల అసహనం

**జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):**

నాణ్యత లోపమా..? అసౌకర్యాల శాపమా.? అనర్హులకు కేటాయించిన పాపమా..? వెరసి దాదాపు రూ 300 కోట్ల డబుల్ బెడ్ రూమ్ ల ప్రాజెక్ట్ నిరుపేదలు అందకుండా పోతుంది. 2014 అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత. ఇదే సమయంలో ఓటమిపాలైన ఇప్పటి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు కలిసి 4000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సేకరించిన 200 ఎకరాల స్థలంలో నిర్మాణానికి పునాది రాయి వేశారు. అప్పటికే నూకపల్లి హౌసింగ్ కాలనీ రూపొందించబడింది. దాదాపు 200కు పైగా ఇందిర ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. రాజకీయ లబ్ధి కోసం వీటిని పక్కన పడేసి కొత్తగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్ కుమార్ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు పూర్తి చేసి 3500 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించారు. లబ్ధిదారుల ఎంపిక సజావుగా జరగకపోగా అధికారులు చేతివాటం ప్రదర్శించి అనర్హులకు కేటాయించినట్లు అప్పట్లో పెద్ద వివాదమే నెలకొంది.

2

కలెక్టర్ వద్ద డిఫాల్ట్ మిల్లర్ల జాబితా లేదట..!



## వెట్టి నుంచి విముక్తి..

# ఉద్యోగ భద్రత

### గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

### సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు

- చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్
- డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు
- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సిఎం
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం



తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ `ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు `2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది.

**హైదరాబాద్,నవంబర్ 17(నినాదం):**

కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి`12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ `ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత,

2

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది.

## కలెక్టర్ వద్ద డిఫాల్ట్ మిల్లర్ల జాబితా లేదట..!

**జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 17(నినాదం):**




జిల్లాలో 14 మంది రైస్ మిల్లర్లు దాదాపు 32 కోట్ల ధాన్యాన్ని తమ సొంతానికి అమ్ముకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన దురాగతం పై సోమవారం బిజెపి నాయకులు ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న కలెక్టర్ సత్యప్రసాద్ డిఫాల్ట్ మిల్లర్ల ల జాబితా ఇవ్వాలని బిజెపి నాయకులను కోరడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అవినీతిని అరికట్టాల్సిన కలెక్టరే డిఫాల్ట్ మిల్లర్ ల జాబితా కోరడం ఆశ్చర్యానికి గురిచేసింది అన్నారు. ఫిర్యాదు స్వీకరించి సివిల్ సప్లై అధికారులను విచారణ కోరి చర్యలు తీసుకోవాల్సిన కలెక్టర్ కు బాధ్యతలు గుర్తు చేయడం విచారకరమన్నారు. అత్యున్నతమైన హోదాలో ఉన్న కలెక్టర్ ఇలా మాట్లాడడం నిజంగా ఈ జిల్లాకు పట్టిన దౌర్భాగ్యమే అని ఆవేదన వ్యక్తం చేశారు. 32 కోట్ల విలువైన ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్లకు తిరిగి ఈ ఖరీఫ్. లో ధాన్యాన్ని ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. కేటాయించిన వారం రోజులకే. ఖరీఫ్ ధాన్యాన్ని కూడా అమ్ముకున్న మిల్లర్లను వెనుకేసుకు రావడం తగదు అన్నారు. సివిల్ సప్లై అధికారులను నిలదీయకుండా ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులను జాబితాను అడగడం బాధాకరమని అన్నారు. కలెక్టర్ కు విశేష. అధికారాలు ఉంటాయి.. అవినీతి చోటు చేసుకున్నప్పుడు కచ్చితంగా వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన కలెక్టర్ ఇలా మాట్లాడడం భావ్యం కాదని విచారం వ్యక్తం చేశారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

- అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
- ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

**ఢాకా, నవంబర్ 17(నినాదం):**

6

ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి.



## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

### స్పీకర్ తీరును తప్పుపట్టిన సుప్రీం

### నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం

**న్యూఢిల్లీ,నవంబర్17(నినాదం):**



తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది.

6

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

6

**హైదరాబాద్,నవంబర్17(నినాదం):**

సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు



## వెట్టి నుంచి విముక్తి.. ఉద్యోగ భద్రత

సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది. అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1`2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరపున సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది. ప్లాట్‌ఫామ్‌ల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించేందుకు రియల్`టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ అందుబాటులోకి తేనున్నారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, ఉబర్, ఓలా వంటి ప్లాట్ ఫామ్‌లు, కార్మికుల మధ్య తలెత్తే వివాదాలను ఇన్‌టైంలో పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముసాయిదాలో పొందుపరిచింది. ఇందులో భాగంగా గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు. 100 మందికి పైగా కార్మికులు ఉండే ప్రతి పెద్ద ప్లాట్‌ఫామ్‌లో 'అంతర్గత వివాద పరిష్కార కమిటీ'ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ కమిటీల ద్వారా పరిష్కారం లభించకపోతే, పైస్థాయిలో అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇందుకోసం బిల్లులో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు. కార్మికులు లేదా ప్లాట్ ఫామ్‌లు గ్రీవెన్స్ అధికారులు ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తిచెందకపోతే వారు అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ అథారిటీ స్వతంత్రంగా విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకోనుంది. తద్వారా కార్మికులకు న్యాయపరమైన భరోసా దక్కుతుంది. చట్టం అమల్లోకి వస్తే ఆయా ప్లాట్‌ఫామ్‌లు ఇకపై ఉద్యోగులను అకారణంగా తొలగించలేవు. ఎవరైనా ఉద్యోగిని తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి. గతంలో ప్లాట్‌ఫామ్‌లు గిగ్ వర్కర్ల అకౌంట్లను ఒక్కసారిగా నిలిపివేసేవి. దీనివల్ల కార్మికులు ఉన్నఫళంగా రోడ్డునపడేవారు. తాజా బిల్లులో కస్టమర్ భద్రతకు ముప్పు కాని సందర్భాల్లో.. ఏ వర్కర్‌నైనా తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలనే నిబంధన పెట్టారు. పని కేటాయింపు, తొలగింపు.. తదితర అంశాల్లో వివక్ష లేకుండా ఉండేందుకు, ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగిస్తున్న అల్గారిథమ్‌లు పారదర్శకంగా ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా రాష్ట్రంలో 1,300 మంది గిగ్ వర్కర్లపై సర్వే నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా బిల్లులో పలు అంశాలు పొందుపరిచింది. 2024 జనవరి నుంచి 2025 జూన్ వరకు అగ్రిగేటర్లు, గిగ్ వర్కర్ల సంఘాలు, నిపుణులు, న్యాయవేత్తలతో ఆరుసార్లు సంప్రదింపులు చేపట్టి.. పలు మార్పులు చేర్పులు చేసింది. న్యాయశాఖ పరిశీలన అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి మే 19 వరకు బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. 66 సూచనలు, అభ్యంతరాలు అందగా.. వీటిలో చాలా అంశాలను బిల్లులో పొందుపరిచారు.

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది.


HINDUJA HOUSING FINANCE

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
రిజిస్టర్డ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా

## డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ నవీన్ కుమార్ రమావత్, ఇంటి నెం. 3-1/10, 0, ఇందిరమ్మ కాలనీ, రాజ్‌బొల్లారం, రూరల్, మేడ్చల్, తెలంగాణ, ఇండియా - 501401 ...రుణగ్రహీత, 2. శ్రీమతి సక్కుబాయి రమావత్, ఇంటి నెం. 3-33/1, విటిసి ఘన్‌పూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టిజి-501401 ...సహ-రుణగ్రహీత. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000689 & రూ. 700000/-. | 08/04/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 745606/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 501401, తెలంగాణ, మేడ్చల్, మెట్రో, మేడ్చల్, ఇండియా - 501401, తెలంగాణ, మేడ్చల్, మెట్రో, మేడ్చల్, 85 చ॥గ॥ల భూమి విస్తీర్ణము మరియు 200 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, విటిసి నగర్, 3-33/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హనుమంతు ఇల్లు 2'0 అడుగుల లేన్, దక్షిణం: బి. రాజు ఇల్లు 2'0 అడుగుల లేన్, తూర్పు: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్రభుత్వ భూమి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 2 | 1. శ్రీ బాలకృష్ణ మణ్యగూడ ...రుణగ్రహీత, 2. శ్రీమతి శోబా మణ్యగూడ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-17ఎ, 0, చిప్పలపల్లె గ్రామం, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా, మెట్రో, కందుకూరు, తెలంగాణ, ఇండియా - 501359. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000945 & రూ. 680000/-. | 09/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 683400/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 501359, తెలంగాణ, కందుకూర్, మెట్రో, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, చిప్పలపల్లె గ్రా॥, మొత్తం భూమి విస్తీర్ణం 280 చ॥గ॥లు, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డిజిల్లా, కందుకూర్ మం॥, చిప్పలపల్లె గ్రా॥ వద్ద ఉన్న ఇంటి నెం. 1-17ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఎర్ర బాలమ్మ ఇల్లు, పడమర: జంగమ్మ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 3 | 1. శ్రీ పుట్టాల ప్రవీణ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పుట్టాల ఎల్లమ్మ @ పుట్టా ఎల్లమ్మ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 1-115 1, ఎస్‌సి కాలనీ, 1, రామాజీ పేట, యాదగిరిగుట్ట, ఎస్‌సి కాలనీ, మెట్రో, యాదగిరిగుట్ట, తెలంగాణ, ఇండియా - 508286. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000535 & రూ. 880000/-. | 09/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 854206/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508286, తెలంగాణ, ఆలేర్, రూరల్, యాదగిరి గుట్ట మం॥, రామాజిపేట, రామాజిపేట, ఎస్‌సి కాలనీ, 129 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 360 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్, 1-115/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మొగిలిపాక భాస్కర్ ఇల్లు, దక్షిణం: మొగిలిపాక వీరస్వామి ఇల్లు, తూర్పు: మొగిలిపాక నరసింహులు ఇల్లు, పడమర: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 4 | 1. శ్రీ రవి ఉదారి ...రుణగ్రహీత, 2. శ్రీమతి యాదమ్మ ఉదారి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 3-77, 1, ధర్మోజీ గూడెం, చౌటుప్పల్ మడలం, కొయ్యలగూడెం, రూరల్, చౌటుప్పల్, తెలంగాణ, ఇండియా - 508252. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000735 & రూ. 650000/-. | 09/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 657632/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508252, తెలంగాణ, చౌటుప్పల్, రూరల్, చౌటుప్పల్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్ క్రింద, జెడ్‌పి యాదాద్రి భువనగిరి, మండల పరిషత్ చౌటుప్పల్, ధర్మోజిగూడెం గ్రామపంచాయతీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మం॥, లక్కారం రెవెన్యూ గ్రా॥, ధర్మోజిగూడెం గ్రా॥ వద్ద మొత్తం ఏరియా (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ స్థలం కలుపుకొని) 110.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 91.96 చ॥మీ॥లు, (గ్రౌండ్ ఫ్లోర్, బిల్టప్ ఏరియా: 650.00 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్ మరియు ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 3-77, అసెస్‌మెంట్ నెం. 320737100307 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 90 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: జీడిమాడ్ల కొండల్ ఇల్లు, తూర్పు: ఉదారి పోశయ్య ఇల్లు, పడమర: దాసరి యాదయ్య మరియు లింగయ్య ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 5 | 1. శ్రీమతి పల్లె శైలజ ...రుణగ్రహీత, 2. శ్రీ పల్లె మస్తాన్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 5-83 & సి-54, ఫెర్టిలైజర్ కాలనీ, గుండ్లపహాడ్, రాఘవపురం, రూరల్, నేరేడ్చెర్ల, తెలంగాణ, ఇండియా - 508218. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000239 & రూ. 900000/- | 09/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 941465/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508218, తెలంగాణ, నేరేడ్‌చెర్ల, అర్బన్, నేరేడ్‌చెర్ల, నేరేడ్‌చెర్ల, బ్లాక్ నెం. 8, సర్వే నెం. 213/ఎఎ, భూమి యొక్క మొత్తం విస్తీర్ణము 325 చ॥గ॥లు, ప్లాట్ నెం. 4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 8, దక్షిణం: 24'0 అడుగుల వెడల్పు బజారు, తూర్పు: ప్లాట్ నెం. 5, 6, పడమర: ప్లాట్ నెం. 3. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 6 | 1. శ్రీ ధనవత్ శ్రీహరి ...రుణగ్రహీత, 2. శ్రీమతి ధరావత్ చంద్రకళ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 1-78, కెజెఆర్ కాలనీ, కెజెఆర్ కాలనీ, కెజెఆర్ కాలనీ, దిల్వరపురం, రూరల్, దామెరచెర్ల, తెలంగాణ, ఇండియా - 508355. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000306 & రూ. 720000/-. | 09/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 724998/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508355, తెలంగాణ, దామెరచెర్ల, రూరల్, కెజెఆర్ కాలనీ, దిల్వరపురం, కెజెఆర్ కాలనీ, బ్లాక్ నెం. 1, 155.5 చ॥గ॥ల భూమి విస్తీర్ణము మరియు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 240 చ॥అ॥లు, డోర్ నెం. 1-78 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: అస్లా ఇల్లు, తూర్పు: జిపి రోడ్డు, పడమర: అస్లా ఖాళీ స్థలం. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 7 | 1. శ్రీ ఓం సాయి గౌడ్ కొత్త ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఐశ్వర్య లగ్గోని ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-70/1, చంగిచెర్ల, 2, బోడుప్పల్, మెట్రో, ఘట్‌కేసర్, తెలంగాణ, ఇండియా - 500092. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000572 & రూ. 1350000/-. | 10/06/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1327179/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 500092, తెలంగాణ, హైదరాబాద్, మెట్రో, బోడుప్పల్, చెంగిచెర్ల, 215.8 చ॥గ॥ల భూమి విస్తీర్ణము, ఇంటి నెం. 1-70 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6'0 అడుగుల వెడల్పు లేన్, దక్షిణం: కొత్త లక్ష్మయ్య కు చెందిన ఆస్తి, తూర్పు: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నెం. 1-70 రెండవ పార్టీకి అంటే కొత్త రుక్మిణి బాయికి కేటాయించబడింది. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 8 | 1. శ్రీమతి స్వాతి బజారు ...రుణగ్రహీత, 2. శ్రీ వీరేష్ గౌడ్ బజారు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-12-87/ఎ, 1, బీరప్పగడ్డ, ఉప్పల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెట్రో, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500039. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000828 & రూ. 1050000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1073917/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 500039, తెలంగాణ, హైదరాబాద్, మెట్రో, ఉప్పల్, టి.ఎస్., మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్ఓ ఉప్పల్ అధికార పరిధి, టి.ఎస్. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ గ్రా॥, బ్లాక్ నెం. 12, బీరప్పగూడ గడ్డ వద్ద 53.33 చ॥గ॥లు, దానికి సమానమైన 44.58 చ॥మీ॥లు (160 చ॥గ॥లలోనిది), గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 200 చ॥అ॥లు గల ఇంటి నెం. 2-12-87 మధ్య భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 18'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: ఇంటి నెం. 2-12-87 తూర్పు భాగము, పడమర: ఇంటి నెం. 2-12-87 పడమటి భాగము. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 9 | 1. శ్రీమతి వల్పాట్ల సైదమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ వల్పాట్ల నితీష్ ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ వలపట్ల లోకేష్ ....సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇంటి నెం. 6-590, రాంనగర్, మిర్యాలగూడ, నల్గొండ, మిర్యాలగూడ, అర్బన్, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా - 508207. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000082 & రూ. 700000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 651819/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508207, తెలంగాణ, మిర్యాలగూడ, అర్బన్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా రిజిస్ట్రార్, మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్, నల్గొండ జిల్లా పరిషత్, మిర్యాలగూడ మండల పరిషత్, మిర్యాలగూడ రెవెన్యూ మం॥, మిర్యాలగూడ మం॥, మిర్యాలగూ మున్సిపాలిటీ, మిర్యాలగూడ సిటీ, బ్లాక్ నెం. 05, సర్వే నెం. 56, 112.75 చ॥గ॥లు = 94.25 చ॥మీ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ రోడ్డు, దక్షిణం: 30'0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఇతరుల భూమి, పడమర: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 10 | 1. శ్రీ గంగారామ్ ఉజైనివాలే ...రుణగ్రహీత, ఇంటి నెం. 3-144/1/బి, నారాయణఖేడ్ టౌన్, నారాయణఖేడ్ టౌన్, అర్బన్, నారాయణఖేడ్, తెలంగాణ, ఇండియా - 502286, 2. శ్రీమతి గీతా బాయి ఉజైనివాలే ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-144/1/బి, నారాయణఖేడ్ టౌన్, భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో మరియు మీ సేవా, అర్బన్, సంగారెడ్డి, తెలంగాణ, ఇండియా - 502286. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SGRD/A000000056 & రూ. 3000000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 2828168/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 502286, తెలంగాణ, సంగారెడ్డి, అర్బన్, నారాయణఖేడ్, సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ టౌన్ మరియు మం॥ వద్ద సర్వే నెం. 27, మొత్తం ఏరియా 360 చ॥అ॥లు + 360 చ॥అ॥లు లేదా 40 చ॥అ॥లు + 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు + 33.44 చ॥మీ॥లు, ఖాళీ స్థలం ప్లాట్స్ నెం. 21, తూర్పు పడమర 30 అడుగుల రోడ్డు, ఉత్తరం దక్షిణం 12 అడుగులు, ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 23, దక్షిణం: ప్లాట్ నెం. 19, తూర్పు: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 22. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 11 | 1. శ్రీ సత్యనారాయణ విజిగిరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మంజుల విజిగిరి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ప్లాట్ నెం. 25, సాయి మహదేవ్ నగర్, మేడిపల్లి, మెట్రో, మేడిపల్లె, తెలంగాణ, ఇండియా - 500092. రుణ దరఖాస్తు నెం. AP/HDB/TRKP/A000000090 & రూ. 3500000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 3517389/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 500092, తెలంగాణ, మేడిపల్లి, మెట్రో, మేడిపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్ఆర్ఓ నారపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ మున్సిపాలిటీ క్రింద, మేడిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 108. 109, 113, 114 & 116 లలో 84 చ॥గ॥లు లేదా 70.2 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 25 దక్షిణ భాగము (తూర్పు వైపు) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 25 ఉత్తర భాగము, దక్షిణం: 25'0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 24, పడమర: ప్లాట్ నెం. 25 దక్షిణ భాగము (పడమర వైపు). గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 12 | 1. శ్రీ వెంకటేష్ బూడెద ...రుణగ్రహీత, 2. శ్రీమతి బూడెద కవిత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 2-3-192, 1, శాంతినగర్, ఉప్పల్, మెట్రో, ఉప్పల్, తెలంగాణ, ఇండియా - 500039. రుణ దరఖాస్తు నెం. AP/HDB/TRKP/A000000127 & రూ. 1300000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1308386/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 500039, తెలంగాణ, ఉప్పల్, మెట్రో, ఉప్పల్ ఖల్సా గ్రా॥, శాంతినగర్, ఇంటి నెం. 2-3-192 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 16'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: టి.భూమయ్య కు చెందిన ఇల్లు, తూర్పు: టి. ఆగమయ్య కు చెందిన ఇల్లు, పడమర: 18'0 అడుగల వెడల్పు రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 13 | 1. కుమారి మాల లక్ష్మి ప్రియ ...రుణగ్రహీత, 2. శ్రీ మాల శివ కుమార్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 5-40/దక్షిణ భాగం, వీధి పేరు: గ్రామం చింతల్‌ఘాట్, అంతస్తు నెం: 0, మండల్ కోహీర్, జిల్లా సంగారెడ్డి, జెడ్‌పిఎస్ పాఠశాల దగ్గర, కోహీర్, తెలంగాణ, 502321. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SGRD/A000000395 & రూ. 900000/-. | 11/05/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 923151/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ-502321, కోహీర్, జెడ్‌పిఎస్ స్కూల్ దగ్గర, సంగారెడ్డి జిల్లా, కోహీర్ మం॥, అంతస్తు నెం. 0, వీధి పేరు: చింతల్‌ఘాట్ గ్రా॥, ఇంటి నెం. 5-40/దక్షిణ భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నర్సింహులు ఇల్లు, దక్షిణం: మాలశివ కుమార్ కు చెందిన ఇంటి నెం. 5-40/భాగము (దక్షిణం వైపు) లోని మిగిలిన భాగము, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 14 | 1. శ్రీ శ్రీనివాస్ కందగట్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి లావణ్య కందగట్ల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 11-123, క్రాంతి నగర్, అలైర్ గ్రామం మరియు మండలం, సెమిఅర్బన్, అలైర్, తెలంగాణ, ఇండియా - 508101. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000489 & రూ. 1000000/-. | 08/04/2025 | 15/11/2025 & 07/11/2025 నాటికి రూ. 985628/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా-508101, తెలంగాణ, హైదరాబాద్, సెమీఅర్బన్, అలైర్, జెడ్.పి. యాదాద్రి భువనగిరి, అలైర్ మున్సిపాలిటీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, అలైర్ మం॥, అలైర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 987లో 200 చ॥గ॥లు లేదా 167.22 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 640 చ॥అ॥లతో ఇంటి నెం. 11-123 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దొంకన పూజిత ఇల్లు, దక్షిణం: పబ్లిక్ రోడ్డు, తూర్పు: 18'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మిట్టపల్లిఅనంతగిరి మరియు ఇతరుల ఖాళీ స్థలం. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 15 | 1. శ్రీ కృష్ణ రాపెల్లి ...రుణగ్రహీత, 2. శ్రీమతి రేఖ రాపెల్లి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 13-19, 1, రాజీవ్ నగర్, ముస్తాబాద్, రూరల్, ముస్తాబాద్, తెలంగాణ, ఇండియా - 505404. రుణ దరఖాస్తు నెం. AP/GAJ/GAJL/A000000337 & రూ. 920000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 942986/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా-505404, తెలంగాణ, ముస్తాబాద్, రూరల్, ముస్తాబాద్, ఎరుపు రంగు గీతతో జతచేయబడిన మ్యాప్‌లో మరింత స్పష్టంగా చూపబడింది, ఏరియా విస్తీర్ణము: 283.48 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 237.01 చ॥మీ॥లు, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా: 690.0 చ॥అ॥లలోని ఖాళీ స్థలంతో పాటు ఆర్‌సిసి గృహము జి.పి.ఇంటి నెం. 13-19 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎల్లా మల్లా రెడ్డి ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: రుద్రోజు లక్ష్మి నారాయణ ఇల్లు, పడమర: బోద రాజయ్య మరియు ఎల్లా పద్మ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 16 | 1. శ్రీ వెంకటేష్ గౌడ్ పిప్పాల ...రుణగ్రహీత, 2. శ్రీ నర్సిహ్మలు పిప్పాల ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి భారతమ్మ పిప్పాల ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: ఇంటి నెం. 1-49 (కొత్తది) & 2-43 (పాతది), మల్లేపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రాజాపూర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, రూరల్, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా - 509301. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000793 & రూ. 925000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 882886/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా-509321, తెలంగాణ, మహబూబ్‌నగర్, రూరల్, రాజాపూర్, తెలంగాణ పిన్, రంగారెడ్డి జిల్లా, రాజాపూర్ మం॥, మల్లేపల్లి గ్రా॥, బ్లాక్ 1, ఇంటి నెం. 1-49 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అల్లె నర్సింహా ఇల్లు మరియు జగదాంబ ఖాళీ స్థలం, దక్షిణం: రాములు గౌడ్ ఇల్లు, తూర్పు: చెరువయ్య భూమి, పడమర: సిసి రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 17 | 1. శ్రీమతి జ్యోతి దారోజు ...రుణగ్రహీత, 2. శ్రీ పవన్ కుమార్ డి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 214/పి, అయ్యప్ప కాలనీ, షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్, తెలంగాణ, సెమిఅర్బన్, ఫరూఖ్‌నగర్, తెలంగాణ, ఇండియా - 509216. 3. శ్రీ శ్రీనివాస్ చారి ...సహ-రుణగ్రహీత, ఇక్కడ కూడా నివాసం: ఇంటి నెం. 1-5-31/8, సాయినాథ్ కాలనీ, నారాయణపేట, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509210, సెమిఅర్బన్, ఫరూఖ్ నగర్, తెలంగాణ, ఇండియా - 509216. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000851 & రూ. 760000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 738566/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా-509210, తెలంగాణ, నారాయణపేట, సెమీఅర్బన్, నారాయణపేట, తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, నారాయణపేట మం॥, పల్లా బుజురుగ్, సర్వే నెం. 473 భాగము, 474 భాగములలోని ప్లాట్ నెం. 50, ఇంటి నెం. 1-5-37/8 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 49, దక్షిణం: ప్లాట్ నెం. 51, తూర్పు: 33'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 41. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 18 | 1. శ్రీమతి నిర్మల గద్దే ...రుణగ్రహీత, 2. శ్రీ శంకర్ గద్దె ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ వంశీ గద్దె ....సహ-రుణగ్రహీత, అందరి నివాసం: 8-55, భువనగిరి, 1, రాయగిరి, భువనగిరి, రూరల్, భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508116. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000511 & రూ. 1250000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 1186548/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా -508116,తెలంగాణ, భువనగిరి, రూరల్, రాయిగిరి, జెడ్‌పిపి సరిహద్దులు, నల్గొండ, ఎంపిపి భువనగిరి, జి.పి. రాయిగిరి, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా భువనగిరి, నల్గొండ జిల్లా, భువనగిరి మం॥, రాయిగిరి గ్రా॥ వద్ద సర్వే నెం. 826/140 లో 202 చ॥గ॥లు దానికి సమానమైన 168.898 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణము (నివాస జోన్) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సత్తి రెడ్డి ఇల్లు, దక్షిణం: అమ్మకందారుల భూమి, తూర్పు: 20'0 అడుగల వెడల్పు రోడ్డు, పడమర: బాల్‌రాజు ఖాళీ భూమి, గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 19 | 1. శ్రీ మచ్చవర్ధన్ లంగరు ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఆండాలు లంగరు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 4-32/3, వార్డ్ నెం. 3, 1, బ్యాంక్ స్ట్రీట్, గోకారం గ్రామం, వలిగొండ మండలం, రూరల్, వలిగొండ, తెలంగాణ, ఇండియా - 508252. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000550 & రూ. 1800000/-. | 09/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 1828154/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508252, తెలంగాణ, వలిగొండ, రూరల్, గోకారం, వలిగొండ, గోకారం గ్రా॥ వద్ద 116.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 96.976 చ॥మీ॥ల ఖాళీ స్థలం మరియు మొత్తం విస్తీర్ణము బిల్టప్ ఏరియా, 562.59 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 4-32/3 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పబ్బు వేణు గోపాల్ ఇల్లు మరియు పబ్బు నరసింహ ప్లాటు, దక్షిణం: ఐతరాజు చంద్రయ్య ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 20 | 1. శ్రీ బాలకృష్ణ కాకల్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి జ్యోతి కాకల్ల ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 4-82, 1, జల యాదాద్రి భువనగిరి, హనుమాన్ టెంపుల్ దగ్గర, రూరల్, రాజాపేట, తెలంగాణ, ఇండియా - 508105. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000663 & రూ. 540000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 544484/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508105, తెలంగాణ, రాజాపేట్, రూరల్, రాజాపేట్ మం॥, జాల గ్రా॥, ఇంటి నెం. 4-82 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సాయిల్ల బాలమల్లయ్య ఇల్లు, దక్షిణం: కాకల్ల రాములు ఇల్లు, తూర్పు: కాకల్ల నర్సింహులు ఖాళీ స్థలం, పడమర: 20'0 అడుగుల వెడల్పు రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 21 | 1. శ్రీ వెంకటేష్ బొంత ....రుణగ్రహీత, 2. శ్రీమతి లలిత బొంత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 4-87, 1-అంతస్తు, 1, క్రాంతి కాలనీ, రోడ్ నెం-1 మేడిపల్లి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెట్రో, ఉప్పల్, తెలంగాణ, ఇండియా - 500092. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000670 & రూ. 1030000/-. | 11/05/2025 | 14/11/2025 & 11/07/2025 నాటికి రూ. 1052862/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఇండియా - 508111, తెలంగాణ, ఆత్మకూర్, రూరల్, ఆత్మకూర్, మోత్కూర్, ఆత్మకూర్, తిమ్మాపురం, 8-122/3 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బొంత ఎల్లయ్య ఇల్లు, దక్షిణం: బొంత రాములు ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర: బొంత మల్లయ్య ఖాళీ స్థలం. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 18.11.2025 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కలెక్టర్ సాబ్.. ఏ క్యా హై..?

మొదటిపేజీ తరువాయి

3500 డబుల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారుల కు కేటాయించి రెండు సంవత్సరాలు గడుస్తుంది. ఇప్పటికీ కేవలం 10 శాతం మంది. మాత్రమే నివాసం ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. జగిత్యాల పట్టణానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలు పదుల సంఖ్యలో ఇప్పటికీ ప్రజావాణి చుట్టూ తిరుగుతున్నారు. మరి కేటాయించిన డబ్బులు బెడ్ రూమ్ లో లబ్ధిదారులు ఎందుకు నివాసం ఉండడం లేదు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ ఫిరాయించి డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి దాదాపు 40 కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్నారు. వసతుల కల్పన కోసం నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను కూడా నేలమట్టం చేశారు. దాదాపు రూ 400 కోట్ల ప్రాజెక్ట్.. 4000 మంది లబ్ధిదారులు ఇందులో నుంచి.. 3500 మందికి కేటాయించారు. 10 శాతం మంది మాత్రమే నివాసం ఉంటున్నారు. మిగతా లబ్ధిదారులు ఇండ్లకు తాళాలు వేసుకొని. కొందరు కిరాయించుకొని.. మరికొందరు అమ్ముకొని జగిత్యాల పట్టణంలోనే నివాసం ఉంటున్నారు.. ఇదేం దౌర్భాగ్యం..! లబ్ధిదారుల ఎంపికలో తీవ్రమైన అవకతవకలు జరగడంతోనే ఇండ్లున్న వారికే డబుల్ బెడ్ రూమ్లో కేటాయించడంతో తాళాలు వేసుకొని పట్టణంలో ఉంటున్నట్లు సమాచారం. ప్రభుత్వ లెక్క ప్రకారం ఒక డబుల్ బెడ్ రూమ్ దాదాపు రూ 10 లక్షల విలువ చేస్తుంది. ఇల్లు లేని నిరుపేదలు ఎవరైనా 10 లక్షల విలువ చేసే ఇల్లును పక్కనపెట్టి పట్టణంలో నెలకు రూ 5 వేలు కిరాయి చెల్లిస్తూ నివాసం ఉంటారా..? పదుల సంఖ్యలో ఇల్లు లేని నిరుపేదలు ప్రతి సోమవారం ప్రజావాణి చుట్టూ ఎందుకు తిరుగుతున్నారు..? అధికారులు సమాధానం చెప్పలేని దుస్థితి. నివాసం ఉందని లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ లో రద్దుచేసి ఇల్లు నేను నిరుపేదలకు కేటాయిస్తే పూర్తిస్థాయిలో నిరుపేదలకు న్యాయం జరిగినట్లు అవుతుందినే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**ముని్సపల్ ఎన్నికలను ప్రభావితం చేసే కుట్ర...!**

రానున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాలను డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కచ్చితంగా ప్రభావం చేస్తారని చర్చ నడుస్తుంది. 3500 మంది కుటుంబాలు అంటే పదివేల ఓట్లు వీళ్లంతా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాళాలు వేసుకొని పట్టణంలో నివాసం ఉంటున్నారు. జగిత్యాల మున్సిపాలిటీకి 48 వార్డులు ఉన్నాయి. అదనంగా మరో రెండు వార్డులు పెంచుకునే అవకాశం ఉంది. 3500 కుటుంబాలు నివాసం ఉండే డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ రెండు వాలుగా విభజించి ఓటర్ జాబితాను తయారు చేస్తే మునిసిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవడానికి అవకాశం ఉంది. కానీ అధికారులు ఆ వైపు దృష్టి సారించకపోవడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న మిగతా 5 వందల డబుల్ బెడ్ రూమ్ ను కూడా లబ్ధిదారులకు కేటాయించి పూర్తిస్థాయిలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకుంటే 400 కోట్ల ప్రాజెక్ట్ నిర్మించిన దానికి సార్థకత ఉంటుంది.

**అయితే నివాసం ఉండాలి.. లేదంటే రద్దు చేయాలి**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

నూక పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్మించిన 4 వేల ఇండ్లలో 3500 మందికి కేటాయించారు. ఇల్లు లేని నిరుపేదలు అయితే కచ్చితంగా నివాసం ఉంటారు. మౌలిక వసతుల కోసం ప్రభుత్వం 40 కోట్ల రూపాయలు విడుదల చేసింది. 80 శాతం ఇండ్లకు తాళాలు ఎందుకు ఉన్నాయి. అధికారులు లబ్ధిదారుల జాబితా తీసి నివాసం ఉండేటట్టు చూడాలి. నివాసం ఉండడానికి సుముకతో చూపని వారిని జాబితా నుంచి తొలగించి ఇల్లు లేని నిరుపేదల కేటాయించాలి. 3500 డబ్బులు లబ్ధిదారుల కుటుంబాలకు సంబంధించిన ఓటర్ జాబితాని సిద్ధం చేసి తోకపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ రెండు వార్డులుగా విభజించాలి. ఎందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.





# బిజెపి, బిఆర్ఎస్ తీరుపై ప్రజల్లో ఆగ్రహం

**ఉప ఎన్నిక ఫలితమే ఇందుకు నిదర్శనం**

**కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి**

**కెటిఆర్ అతిగా ఊహించుకోవడం వల్లనే దెబ్బ**

**హైదరాబాద్,నవంబర్17(నినాదం):** రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని భావిస్తున్న భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడం పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లలో ఐదు శాతం వరకు తగ్గిపోవడం ఏమిటి? బీజేపీ ఈ దుస్థితికి అంతర్గత కలహాలు ప్రధాన కారణమని భావించ వచ్చు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్టాన్రికి సంబంధించిన సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. సిఎం రేవంత్ నేరుగా ప్రస్తావించిన సమస్యలపైనా ఎదురుదాడితో పక్కదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో రాష్ట్ర సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. పక్కరాష్ట్రం ఎపిలో బిజెపి నుంచి కేంద్ర మంత్రులు వచ్చి వాలుతున్నారు. చంద్రబాబు ఏది కోరితే అది చేసి పెడుతున్నారు. విజినరీ బాబు అంటున్నారు. విశాఖ ఉక్కు, అమరావతి, తుఫాన్ సాయం, పంటల కొనుగోళ్లు, మిర్చి రైతుల సమస్యలు ఇలా ఒక్కటేంటి..ఏది అడిగిన కాదనకుండా కేంద్రం ఎస్ సమాధానంతో సిద్దంగా ఉంది. తెలంగాణలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్కపనీ కావడం లేదు. పనులన్నవి ప్రజలకు సంబంధించినవి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉండడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కేంద్రమంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కాంగ్రెస్‌ను తిడుతూ కూర్చోవడం తప్ప ఒక్కటంటే ఒక్కటి ప్రజలు గుర్తించే పనులు చేయడం లేదు. జూ `బలీహిల్‌లో అందుకే బిజెపి అడ్రస్ లేకుండా పోయింది. కేంద్రమంత్రిగా ఇది కిషన్ రెడ్డి సిగ్గుపడాల్సిన విషయం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్‌లో వచ్చిన ఓట్లు 35 శాతం మాత్రమే. అప్పుడు బీఆర్ఎస్‌కు దాదాపు 44 శాతం ఓట్లు వచ్చాయి. అంటే, కాంగ్రెస్ కంటే దాదాపు 9 శాతం అధికం. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 14 శాతం పైగా ఓట్లు వచ్చాయి. ఇప్పుడు 9 శాతంలోపే. ఈసారి బీజేపీ డిపాజిట్ కూడా కోల్పోయింది. 2023 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ పార్టీకి దాదాపు పదహారుశాతం ఓట్లు పెరిగాయి. అప్పటితో పోలిస్తే బీఆర్ఎస్, బీజేపీలకు కలిపి 11 శాతం ఓట్లు తగ్గాయి. ఇవన్నీ కాంగ్రెస్‌కు బదిలీ అయ్యాయని భావించాలి.

**తెలంగాణలో పౌష్టికాహార లోపం..**

# నిర్మూలించడమే లక్ష్యం

సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ పై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్ జెన్ 4/1, టీటీసి, థానే, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **13 నవంబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) ఎర్రగుంట దుర్గాభవాని భర్త శ్రీకాంత్,** వయస్సు 28 సంవత్సరాలు, వృత్తి: రెస్టారెంట్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 1-20/సి, లక్ష్మీనగర్, పాపన్నపేట్ (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502125, ఫోన్: 9866466289. **(2) ఎర్రగుంట శ్రీకాంత్ తండ్రి వెంకటేశ్వర్లు,** వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి: రెస్టారెంట్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 1-20/సి, లక్ష్మీనగర్, పాపన్నపేట్ (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502125, ఫోన్: 9866466289. **(3) ఎర్రగుంట కుమారి భర్త వెంకటేశ్వర్లు,** వయస్సు 58 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ఇంటి నివాసం: ఇంటి నెం. 1-20/సి, లక్ష్మీనగర్, పాపన్నపేట్ (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502125. **(4) ఎర్రగుంట వెంకటేశ్వర్లు తండ్రి శేషయ్య,** వయస్సు 60 సంవత్సరాలు, వృత్తి: రెస్టారెంట్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 1-20/సి, లక్ష్మీనగర్, పాపన్నపేట్ (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502125. **(5) జె. విష్ణువర్ధన్ తండ్రి రమేష్,** వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి: హోటల్ వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 7-41, లక్ష్మీనగర్, పాపన్నపేట్ (మం॥), సంగారెడ్డి జిల్లా, పిన్: 502125. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 37,52,844/-** (రూపాయలు ముప్పై ఏడు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల నలభై నాలుగు మాత్రమే) |

**NRSMKTF2304300002 - స్థిరాస్తి యొక్క వివరణ:** మెదక్ జిల్లా, పాపన్నపేట్ మం॥, కొట్టపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 342/బి10 లో 605 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 1-20సి యావదాస్తి. **సరిహద్దులు:** ఎసిసి బిల్టప్ ఏరియా 575.12 చ॥అ॥లు: **ఉత్తరం:** రాంబాబు వ్యవసాయ భూమి, **దక్షిణం:** అమ్మకందారు వ్యవసాయ భూమి, **తూర్పు:** అమ్మకందారు వ్యవసాయ భూమి, **పడమర:** రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: పాపన్నపేట్ (మం॥), మెదక్ (జిల్లా)
తేది: 13.11.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

(భారత రంగ సంస్థ), మహబూబ్‌నగర్-II బ్రాంచ్ - 03501, మహబూబ్‌నగర్ రీజియన్, నెం. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, మహబూబ్‌నగర్-509001, ఫోన్: 9490501008, ఇ-మెయిల్ ఐడి: UBIN0803502@UNIONBANKOFINDIA.BANK

REF:03501/SARFAESIA/SALE NOTICE/51922012/4/2025-26 DATE: 13-11-2025

### అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)

దిగువారికి,

**రుణగ్రహీత:** మెస్సర్స్ దేదాంత కాస్మెస్యూటికల్స్, ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. **బుధీరాజు వెంకట వినయ రవి తేజ,** ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. **బుధీరాజు వినూకాంత్,** ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. **శ్రీమతి సూర్యకాంత రత్న భర్త బి గురుప్రసాద్,** ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, తెలంగాణ. **హామీదారులు: బి గురుప్రసాద్,** ప్లాట్ నెం. 13, రోడ్ నెం. 18, 5-3-60/1, గౌతమి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్-500070, తెలంగాణ.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ బుధీరాజు గురు ప్రసాద్ కి చెందిన ఆస్తి అమ్మకము.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 03501-మహబూబ్‌నగర్-II (ఇంతకుముందు ఆంధ్రా బ్యాంక్), జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా, మహబూబ్‌నగర్-509001** వారు **తేది: 06-07-2022** తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్దిష్ట గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్దిష్ట సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ **13(4)** క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 18-10-2022న** స్వాధీనం చేసుకోవడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల** తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**శ్రీ బుధీరాజు గురుప్రసాద్ యజమానిగా ఉంది,** రంగారెడ్డి జిల్లా, ఎల్ బి నగర్ మున్సిపాలిటీ, హయత్‌నగర్, సాహెబ్‌నగర కలాన్ గ్రా॥, గౌతమి నగర్ కాలనీ, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 5, సర్వే నెం. 233 లో 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ నివాస ప్లాట్ అపరణ నెం. 106 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 107, **దక్షిణం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 13.11.2025
ప్రదేశం: మహబూబ్‌నగర్

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
మహబూబ్‌నగర్-II (03501)

# ప్రమాదకర రోడ్లపై చర్యలు వేగవంతం చేయాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్, నవంబర్ 17 (నినాదం):** తార్నాక డివిజన్‌లో పలుచోట్ల రహదారులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నాయని ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారు ఈరోజు డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తార్నాక డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న రహదారి మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని, రోడ్ల దుస్థితి వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సికింద్రాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ ఈ.ఈ సువర్ణ గారు, డిప్యూటీ ఈ.ఈ మాధవి గారు, ఏఈ వేణు, వర్క్ ఇన్స్పెక్టర్ శివ పాల్గొన్నారు.

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

రిజిస్టర్డ్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ లక్ష్మి ఎం తండ్రి. తల్లి. లింగప్ప ...రుణగ్రహీత, 2. శ్రీమతి బాలకృష్ణ చారి ఎం. భర్త. తండ్రి. మద్దూరు నారాయణ చారి ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-55, కడంపల్లె గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా. తెలంగాణ - 509339. రుణ నెం. AP/HDB/MBNR/A000000698 & రూ. 1000000/- . | 05/11/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 968637/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: పిన్‌కోడ్: 509339, తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, కోస్గి మం॥, కందంపల్లె గ్రా॥ వద్ద 162.93 చ॥గ॥ల విస్తీర్ణములో 651.2 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి ఉన్న ఇంటి నెం. 3-51, అసెస్‌మెంట్ నెం. 241 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సత్యనారాయణ ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ గౌస్ పాషా మొహమ్మద్ తండ్రి ఎండి కాసిం ...రుణగ్రహీత, 2. శ్రీమతి నస్రీన్ ఎండి భర్త శ్రీ ఎండి గౌస్ పాషా ....సహరుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-16, నడిగడ్డ గ్రామం, తెల్కపల్లి మండలం, కల్వకుర్తి, నాగర్‌కునూల్ జిల్లా, తెలంగాణ - 509385. రుణ నెం. AP/HDB/MBNR/A000000908 & రూ. 2350000/-. | 05/11/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 2176869/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి మం॥, కల్వకుర్తి గ్రా॥ మరియు మున్సిపాలిటీ వద్ద సర్వే నెంలు. 172/3, 173/0, 174/2, 172/3, 173/యు, 174/3, 173/4, 173, 172/6, 173/ & 174/ లలో 242 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 206 & 211 లలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1344 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో ఇంటి నెం. 12-43/3/1/ఎల్/12 (పిటిఐఎన్ నెం. 1192005722) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 205 & 212, దక్షిణం: ప్లాట్ నెం. 207 & 210. | | |
| 3 | 1. శ్రీ అబ్దుల్ సమద్ ఎండి తండ్రి అబ్దుల్ రెహమాన్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి తస్నీమ్ ఫాతిమా భర్త అబ్దుల్ సమద్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 16-50, లింగోజికోట గ్రామం, మక్తల్ మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ- 509208. రుణ నెం. AP/HDB/MKTL/A000000030 & రూ. 850000/-. | 05/11/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 814745/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నారాయణపేట జిల్లా, మక్తల్ టౌన్ మరియు మం॥, లింగోజికోట వద్ద బ్లాక్‌నెం. 16, ఖాళీ భూమి విస్తీర్ణము 301.76 చ॥గ॥లలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1854.07 చ॥అ॥లతో ఇంటి నెం. 16-50 (అసెస్‌మెంట్ నెం. 1216204808) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30-0" రోడ్డు, పడమర: అహభి కి చెందిన ఇంటి నెం. 16-49, ఉత్తరం: 8-0" వెడల్పు సేరి, దక్షిణం: 15-0" రోడ్డు. | | |
| 4 | 1. శ్రీ కర్ణాకర్ కంబళాపురం తండ్రి కంబళాపురం బాలచంద్రయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి జె కవిత భర్త కర్ణాకర్ కంబళాపురం ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-30, దైతాయిపల్లి గ్రామం, చందాపూర్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, ఇండియా - 509120. రుణ నెం. AP/MHB/DNWD/A000000030 & రూ. 960000/-. | 04/08/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 714022/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: మహబూబ్‌నగర్ జిల్లా, వనపర్తి మం॥, దాతాయిపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద 222.22 చ॥గ॥లు లేదా 185.79 చ॥మీ॥ల విస్తీర్ణములో 755 చ॥అ॥ల ఆర్‌సిసితో నిర్మాణంలో ఉన్న ఇంటి నెం. 1-42 (అసెస్‌మెంట్ నెం. 29) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: వెంకటస్వామి ఇల్లు, ఉత్తరం: మయిబస్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ దబ్బు చెన్న కిష్టయ్య తండ్రి డి బిచ్చయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి దబ్బు నిర్మల భర్త దబ్బు చెన్న కిష్టయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 26, లింగాయిపల్లి గ్రామం, గండీడ్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509339. రుణ నెం. AP/VKB/VKBD/A000000033 & రూ. 1329000/-. | 04/08/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1381851/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: మహబూబ్‌నగర్ జిల్లా, గన్‌డీడ్ మం॥, లింగాయపల్లి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 242.00 చ॥గ॥లు లేదా 202.33 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 927చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో ఇంటి నెం. 3-3/95 (అసెస్‌మెంట్ నెం. 699) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చంద్రయ్య ఇల్లు, పడమర: చన్నయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బుగ్గయ్య ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ వెంకట్ రాంరెడ్డి వెలికిచర్ల తండ్రి సంజీవ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి వెల్మిచెర్ల ఐశ్వర్య భర్త వెల్మిచెర్ల వెంకట్రామి రెడ్డి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-8, బస్పల్లి గ్రామం, దోమ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ- 501502. రుణ నెం. AP/VKB/VKBD/A000000078 & రూ. 1350000/-. | 04/08/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1387344/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, దోమ మం॥, బస్పల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద 133.33 చ॥గ॥లు లేదా 111.47 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడి 795.37 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇంటి నెం. 3-3/53, అసెస్‌మెంట్ నెం. 320999300253 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: సుభా రెడ్డి ఇల్లు, ఉత్తరం: నారాయణ రెడ్డి ఇల్లు, దక్షిణం: బాల్ రెడ్డి ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ రాంచందర్ తల్లారి తండ్రి తలారి నర్సయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి తలారి నీలమ్మ భర్త తలారి రామయ్య ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-22, బోల్వాన్‌పల్లి, ముష్రిఫా గ్రామం, కోస్గి మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509339. రుణ నెం. AP/HDB/KOSG/A000000043 & రూ. 1500000/-. | 05/09/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1366117/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నారాయణపేట జిల్లా, కోస్గి మున్సిపాలిటీ క్రింద, ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా, కోస్గి మం॥, కోస్గి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 1737 లో 120 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 44లో నిర్మించబడిన ఇంటి నెం. 20/115/9 (పిటిఐఎన్ 1218103379) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 43, పడమర: ప్లాట్ నెం. 45, ఉత్తరం: ప్లాట్ నెం. 38, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ వెంకటేష్ ఆర్ తండ్రి కళ్యా నాయక్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి తారా బాయి రాథోడ్ భర్త కల్లు రాథోడ్ ....సహ-రుణగ్రహీత, 3. కాలు రాథోడ్ తండ్రి థాకియా రాథోడ్ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: 5-39, నివాసం: వైల్కుంట తండా, మద్దూర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509411. రుణ నెం. AP/HDB/MBNR/A000000953 & రూ. 900000/-. | 05/09/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 922470/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నారాయణపేట జిల్లా, మద్దూర్ మం॥, రేణివట్ల గ్రా॥ వద్ద 241.99 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 202.33 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 693 చ॥అ॥లతో ఇంటి నెం. 9-65 (అసెస్‌మెంట్ నెం. 2300078718) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రేణివట్ల నుండి మద్దూరు రోడ్డు, పడమర: నడిపి మొగులప్ప భూమి, ఉత్తరం: కావలి పెద్ద కాశప్ప భూమి, దక్షిణం: బి అంజప్ప భూమి. | | |
| 9 | 1. శ్రీ శివకుమార్ రెడ్డి దేవరింటి తండ్రి దేవ్ ...రుణగ్రహీత, 2. అరింటి నర్సింహా రెడ్డి, శ్రీమతి దేవరింటి పద్మమ్మ భర్త. తండ్రి. అనంత్ రెడ్డి ...సహ-రుణగ్రహీత, 3. దేవరింటి నర్సింహా రెడ్డి తండ్రి డి వెంకట్ రెడ్డి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: 7-130/2, రెడ్డి నగర్, మక్తల్ పట్టణం & మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509208. రుణ నెం. AP/MHB/DVKD/A000000038 & రూ. 950000/-. | 05/09/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 924366/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నారాయణపేట జిల్లా, మక్తల్ మం॥, మక్తల్ గ్రామ కంఠం వద్ద రెడ్డినగర్, బ్లాక్ నెం. 7, 112 చ॥గ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 413.43 చ॥అ॥లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 314.33 చ॥అ॥లతో ఇంటి నెం. 7-129/2 (అసెస్‌మెంట్ నెం. 1216207811) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: డి అనతం రెడ్డి కి చెందిన ఇల్లు, పడమర: బి అనంత రెడ్డికి చెందిన ఇల్లు, ఉత్తరం: 25 అడుగుల రోడ్డు, దక్షిణం: నాగా రెడ్డి ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ అబ్దుల్ నబీ షేక్ తండ్రి షేక్ ఐసూబ్ సాబ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ మున్నీ బేగం భర్త. తండ్రి. షేక్ అద్దుల్ నబీ షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-7, సల్కర్‌పేట్, రంగారెడ్డిపల్లి, వికారాబాద్, కె.వి. రంగారెడ్డి తెలంగాణ - 509337. రుణ నెం. AP/HDB/MBNR/A000000443 & రూ. 1000000/-. | 06/10/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 555835/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్ అధికార పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, గండీడ్ మం॥, రంగారెడ్డిపల్లి గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 355 లో 300 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకందారు రెమ్ భూమి, పడమర: తాండూర్ నుండి మహబూబ్‌నగర్ రోడ్డు, ఉత్తరం: అమ్మకందారు రెమ్ భూమి, దక్షిణం: రంగారెడ్డిపల్లి నుండి పరిగి రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ లక్ష్మణ్ కుమార్ గౌడ్ షక్కారి తండ్రి ఎస్ వెంకటయ్య గౌడ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షక్కర విశాల భర్త లక్ష్మణ్ గౌడ్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-254/బి, నేతాజీ యూత్ క్లబ్, ఉర్కొండ కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ, ఇండియా - 509320. రుణ నెం. AP/HDB/MBNR/A000001021 & రూ. 1400000/-. | 06/10/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1431787/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ మం॥, ఉర్కొండ గ్రా॥, గ్రామకంఠం వద్ద 132 చ॥గ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 1188.00 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 1188.00 చ॥అ॥లుతో ఇంటి నెం. 4-45 (అసెస్‌మెంట్ నెం. 320569800428) యావదాస్తి, సరిహద్దులు: తూర్పు: బి రాజు ఇల్లు, పడమర: ఎస్ వెంకటయ్య గౌడ్ ఇల్లు, ఉత్తరం: కాలనీ రోడ్డు, దక్షిణ: బి లక్ష్మమ్మ ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ శివ కుమార్ మన్నె తండ్రి మన్నె రాంచందర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పావని మన్నె భర్త కేరాఫ్ మన్నె శివ కుమార్ ....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 19-133, హట్కర్ వాడ, కోస్గి టౌన్ & మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509339. రుణ నెం. AP/VKB/VKBD/A000000070 & రూ. 1500000/-. | 06/10/2025 | 14/11/2025 & 07/11/2025 నాటికి రూ. 1544375/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, కోస్గి మున్సిపాలిటీ & మం॥ వద్ద 461.27 చ॥గ॥ల ఖాళీ స్థలంతో పాటు, వార్డ్ రూఫ్ ఫ్లింత్ ఏరియా 1010.12 చ॥అ॥లు, ఆర్‌సిసి నెం. 19-45తో ఇంటి నెం. 14 (అసెస్‌మెంట్ నెం. 1218102350) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: టి మోహన్ & రబియ బేగం ఇల్లు, పడమర: లొరంర్కె సులోచన బాయి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నసరుల్లా ఖాన్ ఇల్లు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 18.11.2025 ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## HFS Hiranandani Financial Services

### హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, డలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021.
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076.
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద.

సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇక ముందు **"HFS"**గా రెఫర్ చేయబడును) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరడమైనది. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీత (లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు/ చిరునామా | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ/తనఖా పెట్టిన ఆస్తి |
|---|---|---|
| **LAN: 4375066101015835/కస్టమర్ ఐడి 51630**<br>1) శ్రీ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత)<br>2) చీడు శ్రీనివాస్ రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>3) చీడు స్వప్న (సహ-రుణగ్రహీత)<br>4) స్నిగ్ధ ఫార్మా హోల్‌సేల్ అండ్ రీటైల్ (సహ-రుణగ్రహీత)<br>5) చీడు జనార్ధన్ రెడ్డి (సహ-రుణగ్రహీత)<br>క్ర.సం. 1, 2, 3, 4 & 5 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 6-61/1, వేలూరు, మెదక్, తెలంగాణ-502336. | తేది: 14.11.2025<br>LAN: 4375066101015835కు సంబంధించి తేది: 11.11.2025 నాటికి రూ. 24,68,694/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల తొంభై నాలుగు మాత్రమే) & ఎన్‌పిఎ తేది: 02.11.2025 | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, వరంగల్ మం॥, వేలూరు గ్రా॥ వద్ద మొత్తం విస్తీర్ణము 104.38 చ॥గ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా-745.83 చ॥అ॥లు, మొదటి అంతస్తు - 745.83 చ॥అ॥లు, రెండవ అంతస్తు - 745.83 చ॥అ॥లు, మొత్తం ప్లింత్ ఏరియా 2237.5 చ॥అ॥లు, నివాస ఇంటి నెం. 6-61 (దక్షిణం వైపు భాగము) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** దాతలు యొక్క ఇల్లు, **దక్షిణం:** కటికె యెల్లోజి యొక్క ఇల్లు, **తూర్పు:** మాలె రాజ్ వీరయ్య యొక్క ఇల్లు, **పడమర:** రోడ్డు. దానిపై ప్రస్తుత & భవిష్య కట్టడాలతో భూమికి కలుపబడిన దేనికైనా శాశ్వతముగా స్థాపించబడిన లేదా భూమికి కలుపబడిన ఏదేని కట్టడము. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణగ్రహీత(ల)కు తెలియజేయడమైనది. HFS సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత అమ్మకం ద్వారా బదిలీ కాకుండా నిరోధించడం, దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **స్వాధీనం చేసుకొనుటకు** చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు HFS హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు** కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది మరియు చట్టములోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా తనఖా పెట్టిన ఆస్తులలో ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర **(సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా)** బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

ప్రదేశం: సిద్దిపేట, తెలంగాణ
తేది: 18.11.2025

సం/- అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

## వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవ్‌భారత్ ఎస్టేట్, జకారియా బుందేర్ రోడ్డు, సెవ్రి (వెస్ట్) ముంబయి - 400015, మహారాష్ట్ర.
CIN No.: U65922MH2005PLC272501

### స్వాధీనతా ప్రకటన

దిగువ సంతకందారు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించమని రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టంలోని రూల్ 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ వివరించిన తేదీన **స్వాధీనము** చేసుకోవడం జరిగినది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు, సాధారణ ప్రజానీకాన్ని ఇందు మూలంగా హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదని ఒకవేళ జరిపినట్లయితే దిగువ వివరించిన మొత్తం మరియు దాని పై వడ్డీ, వ్యయాలు వగైర కలిపి సదరు మొత్తం కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ యొక్క ఛార్జికి లోబడి మాత్రమే జరుగవలెను.

| క్ర. సం. | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు LAN నం. | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | ఆస్తి వివరణ | స్వాధీనతా తేది & రకం |
|---|---|---|---|---|
| 1 | గాండ్ల శ్రీనివాస్<br>గాండ్ల సంతోష్<br>LAN: HL0000000075300 | 20-మే-25<br>13-మే-25 నాటికి<br>రూ. 26,41,243/- | తెలంగాణ- 500090, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మల్లంపేట గ్రామం వద్ద గల గ్రామకంఠంలోపల 341.83 చ.గ.లు లేదా 285.76 చ.మీ.ల విస్తీర్ణం ఆర్‌సిసి 240.0 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో ఇం.నం.3-117 (పిటిఐఎన్ నెం. 1232601105) గల గృహము యావదాస్తి. మరియు సరిహద్దులు : ఉత్తరం : ఇం.నెం.3-123, దక్షిణం : 15-0 వెడల్పు రోడ్, తూర్పు : పొరుగువారి ఇల్లు, పడమర : ఇం.నెం.3.118, 3-121, 3-122. | లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 12-11-2025 |
| 2 | బ్యాగరి యాదగిరి<br>కె. సబిత<br>LAN: LP0000000094991 | 20-సెప్టెంబర్-24<br>16-సెప్టెంబర్-24 నాటికి<br>రూ. 16,77,619/- | తెలంగాణ-501218, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, నర్‌ఖోడ గ్రామం మరియు జీ.పి. వద్ద 137 చ.గ.లు లేదా 114.54 చ.మీ.ల విస్తీర్ణం గల ఇం.నెం.2-8/1 (అసెస్‌మెంట్ నెం.805) గల గృహము యావదాస్తి, సరిహద్దులు : ఉత్తరం : బ్యాగరీ నరేష్ కుమార్ యొక్క ఇం.నెం.2-8, దక్షిణం : రోడ్డు, తూర్పు : 6-0 వెడల్పు రోడ్, పడమర : బ్యాగరీ పెంటయ్య ఇల్లు. | లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 12-11-2025 |

తేది : 18.11.2025
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి/ రంగారెడ్డి

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.

## Unity Small Finance Bank Limited

UNITY Small Finance Bank

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

### స్వాధీనతా ప్రకటన అనుబంధం-4,((స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) సెక్యూరిట ఇంటరెస్ట్ రూల్ 2002 చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. బాలాజీ కిరణ జనరల్ స్టోర్ మరియు డైరీ ఫామ్ ప్రాతినిధిగా కట్టా లింగం ద్వారా, 2. కట్టా లావణ్య, 3. కట్టా లింగం<br>రుణం ఖాతా నం. : USFBHYDLOAN000005012531<br>భౌతిక స్వాధీనం తేది: 15-11-2025 | డిమాండ్ నోటీసు తేది.08.10.2024, తేది.08.10.2024 నాటికి రూ. 37,11,784.36/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు పదకొండు వేల ఏడు వందల ఎనభై నాలుగు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ :** మెడ్చల్-మల్కాజిగిరి, నరపల్లి ఎస్.ఆర్.ఓ పరిధిలో : మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, వెంకటాపురం గ్రామ పంచాయతి, కోర్రెముల రెవెన్యూ గ్రామం వద్దగల ఆర్‌సిసి రూఫ్ తో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 1070 చ.అ.లు కలిగి ఉండి, 230 చ.గ.ల లేదా 192.3 చ.మీ.ల విస్తీర్ణం గ్రామ కంఠం, అస్సెస్ మెంట్ నం. 234 ఇం.నం. 3-12గల **స్థిరాస్తి యావత్తు, మరియు తనఖా డాక్యుమెండ్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం:** నిరుడి జంగయ్య ఇల్లు, **తూర్పు:** కే. బలరాజ్ ఇల్లు, **పశ్చిమం:** నర్సింగ్ రావ్ ఇల్లు. | |
| 1. కిరణ్ డైరీ ఫామ్స్ ప్రాతినిధిగా శ్రీ గంగి కిరణ్ కుమార్, 2. గంగి కిరణ్ కుమార్, 3. గంగి యాదమ్మ, 4. తుమ్మలూరి ప్రియాంక.<br>రుణ ఖాతా నం. : USFBHYDLOAN000005013161<br>భౌతిక స్వాధీనం తేది: 14-10-2025 | డిమాండ్ నోటీసు తేది.08.10.2024, తేది.08.10.2024 నాటికి రూ. 13,79,192.06/- (రూపాయలు పదమూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట తొంభై రెండు మరియు పైసలు ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ :** హిబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్రం, కొల్కుపల్లి గ్రామపంచాయతి క్రింద రంగారెడ్డి జిల్లా, మాడుగుల్ మండలం, కొల్కుపల్లి గ్రామం వద్ద గల మొత్తం ఫ్లింత్ ఏరియా 950 చ.అ.లు కలిగి యుండి, ఏసిసితో 710 చ.అ.లు. మరియు ఆర్‌సిసి తో 240 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగి యుండి, 149.6 చ.గ.లులేదా 125.08 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంగల ఇం.నం. 2-99 గల గృహము యావదాస్తి. **తనఖా డాక్యుమెండ్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం:** చట్ల జంగయ్య ఇల్లు, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** పొరుగు భూమి, **పశ్చిమం:** కటిక్ అ. జంగయ్య ఇల్లు. | |
| 1. లక్ష్మీ నర్సింహ వెజిటేబుల్ ట్రెడర్స్, ప్రాతినిధిగా శ్రీకాంత్ 2. అడ్లా శ్రీకాంత్ రెడ్డి, 3. అడ్లా లక్ష్మి.<br>రుణ ఖాతా సంఖ్య:- USFBHYDLOAN000005017473<br>లాఛనంగా స్వాధీనం తేది: 13-11-2025 | డిమాండ్ నోటీసు తేది.08.08.2025, తేది.07.08.2025 నాటికి రూ. 1,01,02,783.66/- (రూపాయలు ఒక కోటి ఒక లక్షా రెండు వేల ఏడు వందల ఎనభై మూడు మరియు అరవై ఆరు పైసలు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ : అస్తి 1:** సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం, రామంచ గ్రాం & గ్రామ పంచాయితి 260.50 చ.గ.లు లేదా 217.80 చ.మీ.ల. విస్తీర్ణం, ఇం.నం. 2-40 గల సదరు గ్రామపంచాయితి ఖాళీ స్థలం, గృహము యొక్క స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు తనఖా/ అమ్మకం డాక్యుమెండ్ ప్రకారం : ఉత్తరం:** ఇతర ప్లాట్లు, **దక్షిణం:** అడ్ల శ్రీకాంత్ రెడ్డి ఇల్లు, **తూర్పు: 30 అడుగుల రోడ్, పశ్చిమం:** కో-ఆపరేటివ్ బ్యాంక్.<br>**అస్తి 2:** సిద్దిపేట్ జిల్లా. చిన్నకోడూరు మండలం, రమాంచా గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద, 1456 చ.గ.లు లేదా 1217.36 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నం. 2-40 గల సదరు గ్రామపంచాయితి ఖాళీ స్థలం, గృహము యొక్క స్థిరాస్తి యావత్తు **సరిహద్దులు తనఖా/ అమ్మకం డాక్యుమెండ్ ప్రకారం : ఉత్తరం:** రాధారం కనకయ్య తండ్రి కిష్టయ్య సంతానం యొక్క తాళీ స్థలం, **దక్షిణం:** పిదబ్యుది సిర్సిల్లా రోడ్, **తూర్పు:** ఇతర ప్లాట్లు & కో-ఆపరేటివ్ బ్యాంక్, **పశ్చిమం:** దేశరాజు బాలకిషన్ రావు ఇల్లు. | |
| 1. రాధా కృష్ణ వ్యాపారులు మహేష్ కుమార్ గోయల్, 2. మహేష్ కుమార్ గోయల్, 3. హంస దేవి గోయల్ ద్వారా ప్రాతినిధ్యం వహించారు.<br>రుణ ఖాతా నం:- USFBHYDGCTL000003030<br>లాఛనంగా స్వాధీనం తేది: 12-11-2025 | డిమాండ్ నోటీసు తేది.08.08.2025, తేది.07.08.2025 నాటికి రూ. 3,21,95,130.42/- (రూపాయలు మూడు కోట్ల ఇరవై ఒక్క లక్షల తొంభై ఐదు వేల నూట ముప్పై నలభై రెండు పైసలు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ :** తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, రామాణపేట గ్రామం వద్దగల మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 1356.25 చ.అ.లు. మరియు ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 1837.5 చ.అ.లతో 1203.49 చ.గ.లు లేదా 1006.27 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, సర్వే నం. 18/బిలో ఇం.నం. 16-96/2 (పిటిఐఎన్ నం. 224103198) గల స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు తనఖా/ అమ్మకం డాక్యుమెండ్ ప్రకారం : తూర్పు:** బలయ్య యొక్క వ్యవసాయ భూమి, **పశ్చిమం:** ఎ. రామచంద్ర యొక్క వ్యవసాయి భూమి, **ఉత్తరం:** డి. వజ్రయ్య యొక్క వ్యవసాయ భూమి, **దక్షిణం:** లాలా చితారి యొక్క వ్యవసాయ భూమి, | |
| 1. టిఎస్‌కెఎస్ ఇంటీరియర్ మరియు ఎక్స్‌టీరియర్ కలర్ కోట్లు. దాని ప్రతినిధిగా యాదగిరి, 2. ఒంటెద్దు యాదగిరి, 3. ఒంటెద్దు మంజుల<br>రుణ ఖాతా నం : USFBHYDLOAN000005010771<br>సింబాలిక్ స్వాధీనం తేది: 12-11-2025 | డిమాండ్ నోటీసు తేది.08.10.2025, తేది.07.08.2025 నాటికి రూ. 19,93,050.64/- (రూపాయలు పంతొమ్మిది లక్షల తొంభై మూడు వేల యాభై అరవై నాలుగు పైసా మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ :** నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా, మరియు చౌటుప్పల్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిదిలో, యాదాద్రి భువనగిరి జెడ్.పి. చౌటుప్పల్ ఎం.పి. తూప్రాన్ పేట గ్రామపంచాయతి పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ రెవెన్యూ మండలం, తూప్రాన్‌పేట(గ్రామం వద్దగల నివాస జోన్ బ్లాక్ నం. 1, 134 చ.గ.లు 12.02 చ.మీ.కు సమానమైమ విస్తీర్ణం, మొత్తం ఎసిసి. విస్తీర్ణతో కవర్ చేయబడి (బిల్టప్‌మరియు ఖాళీ స్థలంతో) 132.00 చ.గ.ల. బిల్టప్ ఏరియా ఎసిసి రూఫ్ తో ఇటుక గోడతో నిర్మించబడి సర్వే నం. 1లో నం. 1-102 భాగము గల గృహము యొక్క స్థిరాస్తి యావత్తు. **సరిహద్దులు తనఖా/ అమ్మకం డాక్యుమెండ్ ప్రకారం : తూర్పు:** అమ్మకందారు యొక్క నం. 1-102 గల ఇంటి యొక్క భాగము **పశ్చిమం:** నార్ల కొండ శాంతయ్య ఇల్లు, **ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** గుణమోణి మల్లయ్య ఇల్లు. | |
| 1. విఘ్నేష్ ఎంటర్‌ప్రైజెస్ (రుణగ్రహీత), ప్రాతినిధిగా చింతల సురేష్ 2. చింతల సురేష్ (సహ-రుణగ్రహీత) 3. చింతల స్వరూప (సహ-రుణగ్రహీత & తనఖాదారు) రుణ ఖాతా సంఖ్య: USFBWARLOAN000005003736.<br>భౌతిక స్వాధీనం తేది: 13.11.2025 | డిమాండ్ నోటీసు తేది.10.01.2025, తేది.10.01.2025 నాటికి రూ. 34,31,971.35/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షలు ముప్పై ఒకటి వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మరియు ముప్పై ఐదు పైసా మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/సెక్యూర్డు ఆస్తు(ల) వివరణ :** వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఘన్‌పూర్ స్టేషన్ సబ్ జిల్లా పరిధిలో (2102 చిన్న పెండ్యాల గ్రామపంచాయితి పరిధిలో జనగామ జిల్లా, చిలుకూరు మండలం, చిన్న పెండ్యా గ్రామంవద్దగల ఇం.నం. 8-38 సర్వే నం. 21/సి గల ఆర్‌సిసి భవము బిల్టప్ ఏరియా 575 చ.అ.లు. 212.66 చ.గ.లు., 177.811 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంగల ఖాళీ స్థలంతో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు తనఖా డాక్యుమెండ్ ప్రకారం : ఉత్తరం:** పూజారి ఉమా ఖాళీ స్థలం, **పశ్చిమం:** గ్రామపంచాయతి రోడ్డు, **తూర్పు:** ఎడ్ల నర్సయ్య ఇల్లు, **దక్షిణం:** చుక్క రవి ఇల్లు. | |

తేది: 18.11.2025,
ప్రదేశం: తెలంగాణ.

సం/- అధీకృత అధికారి,
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# మెడికవర్ వరల్డ్ ప్రీమెచ్యూరిటీ డే వేడుకలో..
# 'సైన్స్ ఆఫ్ సర్వైవల్'కు ప్రత్యేక ప్రాధాన్యం





**హైదరాబాద్, నవంబర్ 17 (నినాదం):** హైటెక్ సిటీలోని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్‌లో వరల్డ్ ప్రీమెచ్యూరిటీ డేని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందస్తుగా జన్మించిన శిశువులు, వారి కుటుంబ సభ్యులు, వైద్యులు, నర్సులు, సహాయక సిబ్బంది, అలాగే NICUలో చికిత్స పొందిన తరువాత ఇప్పుడు ఆరోగ్యంగా ఎదుగుతున్న చిన్నారులు ఈ వేడుకలో పాల్గొని సంతోషాన్ని పంచుకున్నారు. చిన్నారుల బలమైన జీవన పోరాటం, కుటుంబాల సహనం, వైద్య బృందాల అంకితభావం ఈ కార్యక్రమానికి ప్రధాన సందేశాలుగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 15 మిలియన్ శిశువులు ప్రీటర్మ్‌గా జన్మిస్తుండగా, వాటిలో 3.5 మిలియన్ కేసులు భారతదేశంలోనే నమోదవుతుండటం ఆందోళనకరం. ఈ పరిస్థితుల్లో నియోనాటాలజీ కేర్‌లో అత్యుత్తమ సేవలను అందించే కేంద్రంగా మెడికవర్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. గత నాలుగేళ్లలో ఆసుపత్రి 1,200 కంటే ఎక్కువ న్యూబోర్న్ శిశువులను, అందులో 680 మంది ప్రీటర్మ్ బేబీలను కాపాడింది. అత్యాధునిక పరికరాలతో కూడిన 25 పడకల లెవల్-III NICU, నిపుణుల నియోనాటాలజీ బృందం, నిరంతర మానిటరింగ్ సదుపాయాలు కలిసి అనేక క్లిష్ట పరిస్థితులను విజయవంతంగా ఎదుర్కొంటున్నాయి. 23-26 వారాల గర్భదశలో, కేవలం 550-970 గ్రాముల బరువుతో జన్మించిన శిశువులు కూడా ఇప్పుడు ఆరోగ్యంగా ఎదుగుతున్నది ఈ కేంద్రం సేవలకు నిదర్శనం.

ముఖ్య అతిథిగా హాజరైన డా. హరికృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మెడికవర్ హాస్పిటల్స్, మాట్లాడుతూ "మెడికవర్‌లో మా లక్ష్యం కేవలం చికిత్స కాదు ౹ ప్రతి బిడ్డకు ఆరోగ్యమైన భవిష్యత్తుకు అవకాశం కల్పించడం. ఈ వేడుక చిన్నారుల ధైర్యానికి, వారి కుటుంబాల నిలకడైన విశ్వాసానికి అంకితం" అన్నారు. నియోనాటాలజీ సేవలపై మాట్లాడుతూ డా.రవీందర్ రెడ్డి పరిగె, డైరెక్టర్ నియోనాటాలజీ & పీడియాట్రిక్స్, మాట్లాడుతూ "ప్రీటర్మ్ బేబీ ప్రయాణం ఎంతో ప్రత్యేకం. కుటుంబాలు నెలల తరబడి NICUలో గడుపుతాయి. వారి నిబద్ధతే మా సేవలకు ప్రేరణ. ప్రపంచ ప్రమాణాలకు సరిపోయే మౌలిక సదుపాయాలు, క్రమబద్ధమైన చికిత్స విధానాలు, అనుభవజ్ఞులైన బృందం కలిసి మేము అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నాము" అన్నారు. కుటుంబాలు తమ చిన్నారులను చూసుకున్న వైద్యులను కలుసుకుని భావోద్వేగ క్షణాలను పంచుకోవడం మరియు తమ ప్రయాణంలో అత్యంత దుర్బలమైన దశలలో తమకు లభించిన మద్దతుకు చాలామంది కృతజ్ఞతలు తెలిపారు. పిల్లల కోసం ప్రత్యేక ఆటపాట,పెయింటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. "ప్రీమ్యాచ్యూరిటీ అనిశ్చితితో మొదలైనా ౹ అత్యాధునిక వైద్యం, నైపుణ్యంతో కూడిన సంరక్షణ, తల్లిదండ్రుల అండతో ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు వైపు ప్రయాణిస్తుంది" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# కీసరగుట్టలో కార్తీకమాస చివరి సోమవారం భక్తుల కిటకిట



**కీసర, నవంబర్ 17, (నినాదం):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, కీసరగుట్టలో కార్తీక మాస చివరి సోమవారం కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో గుట్టపైన లింగాలను పూజలు చేసి అనంతరం 365, లక్ష వత్తుల దీపారాధన నిర్వహించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు డిసెంబర్‌లోగా సిద్ధం చేయాలి

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి నవంబర్ 17 (నినాదం):** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి, డిసెంబర్ లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పెండింగ్ వివరాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న డిసెంబర్ లోగా గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



అర్హులైన నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా అధికారులు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన 195 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు, ప్లంబింగ్, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున, వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి, అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, గృహ నిర్మాణ శాఖాధికారి సంగప్ప, ఈఈ పంచాయతీరాజ్ విజయ్ కుమార్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి

## అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారుల తనిఖీ సంబంధిత అంశాలపై సమీక్ష





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండ ల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవా రం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షించారు. స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడు తూ ప్రతి మండల పరిధిలో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వ హణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికా రులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రతికొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్య క్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నా ణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పీఏపై కలెక్టర్‌కు పీడీఎస్‌యూ ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూరల్ ఎమ్మెల్యే పీఏగా పనిచేస్తున్నాడని వారిపైన అధికారులు చర్యలు చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పీఏలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేయొద్దని విద్య హక్కు చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి పీఏగా పనిచేస్తున్నాడని, పీఏగా పని చేయడానికి ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఎటువంటి అనుమతి లేదని అన్నారు. పేద విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సింది పోయి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటూ పీఏగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గతంలోనే సంబంధిత ఎంఈఓకు, డీఈఓకు విషయాన్ని చేరవేశామని అయినా గాని ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని చెపుతూ ఉపాధ్యాయులను పీఏ గా పెట్టుకోవడం సరైంది కాదని అన్నారు. వినతిపత్రానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వివరణ తీసుకొని తదుపరి చర్యలు మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్, నాయకులు ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి

## రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు



**ఖమ్మం, నవంబర్ 17(నినాదం):** న్యాయం చేసి జైలు నుండి బయటకు వచ్చిన పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని డీసీపీ ప్రసాద్ రావు అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండల పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.సీసీటీఎన్స్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్తుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

# డయాగ్నస్టిక్ హబ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



**ఖమ్మం, నవంబర్ 17(నినాదం):** గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వున్న డయాగ్నస్టిక్ హబ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.డి.రామారావు,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్లు. సోమవారం కలిసి టి హబ్ (డయాగ్నస్టిక్ టెస్టింగ్‌సెంటర్)ను ఆకస్మికంగా తనిఖీ చేసి ల్యాబ్ మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్స్ కు పలు సూచనలు చేశారు. డయాగ్నస్టిక్ హబ్‌లోని ల్యాబోరేటరీ పరికరాలు, ల్యాబ్ టెక్నీషియన్ల విధుల్ని పర్యవేక్షించారు. ల్యాబొరేటరీ సేవల వేగాన్ని మరింత మెరుగుపరచాలని, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రజలకు వేగంగా నిర్ధారణ రిపోర్టులు అందించాలని, ల్యాబ్ టెస్టులకోసం వచ్చే పేషంట్లకు ఇబ్బందులు లేకుండా వాష్‌రూం,తాగునీరు, సిట్టింగ్ సదుపాయాలు కల్పించాలని,ల్యాబొరేటరీ పరిసరాలు ఇన్ఫెక్షన్ లేకుండా చూడాలని తెలిపారు. కెమిస్ట్రీ ఎనలైజర్‌కు చిన్న చిన్న సాంకేతిక లోపాలు ఏర్పడడం వల్ల ఈరోజు టెక్నీషియన్ వచ్చి రిపేర్లు చేపడుతారని తెలిపారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో వున్న సెంట్రల్‌ల్యాబ్(ఎమర్జెన్సీ) ల్యాబ్‌లో ఎలా రెగ్యూ పరీక్షల నిర్వహణ ఆలస్యం కాకుండా జరుగుతున్నాయని, క్లినికల్ బయోకెమిస్ట్రీ,క్లినికల్ పాథాలజీ, మైక్రో బయాలజీ లకు సంబంధించిన దాదాపు 134 టెస్టులను నిర్విరామంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4యూ.పి.హెచ్.సి.లు,9 బస్తి దవాఖానలు, 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నుండి ప్రతిరోజు డయాగ్నస్టిక్ హబ్ కు 1500 ల నుండి 2 వేల వివిధ రకాల శాంపిల్స్ టెస్టులకు వస్తున్నాయని, 8 మంది ల్యాబ్ టెక్నీషియన్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రోగ్రాం ఆఫీసర్ డా. బిందుశ్రీ, నోడల్ ఆఫీసర్ డా. సందీప్, ల్యాబ్ మేనేజర్ డి.బిందు భార్గవి అందుబాటులో వుండి పర్యవేక్షణ చేస్తారని,మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్ ఓవరాల్ పర్యవేక్షణ చేస్తారని,డయాగ్నస్టిక్ (రోగ నిర్ధారణ) కు సంబంధించిన పరీక్షలు, సేవలు ప్రజలకు వేగంగా, శాస్త్రీయంగా జరుగుతున్నాయని, ఇంకా అదనపు పరికరాలు, సదుపాయాల కోసం పై అధికారులకు వివరించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. డి. రామారావు తెలిపారు.

# విద్య-ఆరోగ్యం-వ్యక్తిత్వ వికాసం పరస్పర సంబంధం

## సూపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్









**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** ఆరోగ్యం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని ప్రభుత్వ తల్లి-పిల్లల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్ పేర్కొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రధాన గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి విద్యార్థులు పట్టిక రహితంగా, ప్రశాంత వాతావరణంలో చదవడం కొనసాగించాలని సూచించారు. మంచి ఆహారం ఆరోగ్యాన్ని, ఆరోగ్యం మంచి విద్యను, దాని ద్వారా నే వ్యక్తిత్వ వికాసాన్ని అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల అభ్యాసోపలక్షంకోసం గ్రంథాలయాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీ పరీక్షలు ఇప్పటికే రాతపరీ క్షలపైనే ఆధారపడతాయి కాబట్టి గ్రంథాలయ పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయాల్లో చదివి విజయాలు సాధించిన ఎందరో సమాజానికి సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. ... ఈ కార్యక్రమంలో ... పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రత్నాకర్‌ను ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్యే పీఏపై ...

## సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఫాంగ్రా ప్రభుత్వ పాఠశాలలో గ్రీన్ జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్



**గుండాల, నవంబర్ 17 (నినాదం):** గుండాల మండల కేంద్రంలో సోమవారం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఆది వాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల కమిటీ, అనంతరం ఆది వాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణ బాబు మాట్లాడుతూ, 1/70 చట్టం, పేసా చట్టం పంచాయితీ రాజ్ చట్టంకు విరుద్ధంగా గుండాల మండల కేంద్రంలో విపరీతంగా వలసల వచ్చి ఏజెన్సీ ప్రాంతం ఆయినటువంటి గుండాలలో భూములు కొనుగోలు జరుపుతూ విపరీతమైన ధరలు పెంచుతూ బహుళాంతస్తుల నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు చోద్యం చేస్తున్నారా అని ప్రశ్నించారు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 52 క్లాజ్ ఈ 114 , 120 అనుమతులు మంజూరు చేయకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు వారిపైన తెలంగాణ గ్రామ పంచాయతీ భూ లేబిల్ నిబంధనలు 2002 కింద ఇటువంటి చర్యలు తీసుకున్నారు తక్షణమే ప్రజా క్షేత్రంలో వివరణ చెప్పాలని లేనియెడల సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు జబ్బా సుదర్శన్, తాటి బాలకృష్ణ,కుంజ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు నేడు పత్తి తీసుకురావద్దు

## జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్17(నినాదం):** జిల్లాలోని పత్తి రైతు సోదరులకు ముఖ్యమైన సమాచారం అందిస్తూ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు, రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల సంఘం పిలుపు మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిన్నింగ్ మిల్లులు బంద్‌లో పాల్గొననున్నాయి. అందువల్ల పత్తి రైతులు నేడు తమ పత్తిని సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) వారికి అమ్ముకొనుట కోసం పత్తిని తీసుకురావద్దని ఆయన సూచించారు. నేడు సిసిఐ సంస్థతో రాష్ట్ర జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య ముఖ్యమైన చర్చలు జరుగనున్నాయని, ఈ చర్చల అనంతరం పరిస్థితులపై స్పష్టత వచ్చిన తరువాత పత్తి కొనుగోలు ప్రక్రియపై తదుపరి సూచనలు జారీ చేయబడతాయని నరేందర్ వివరించారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ఘనత

## నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**కల్వకుర్తి, నవంబర్ 17 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో సోమవారం రెండు ఆర్టీసీ నూతన బస్సులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉచిత బస్ ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు.అలాగే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయాణికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల సదుపాయం కల్పించాలని, ఇబ్బందులు లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ మార్కెట్ చైర్మన్ రామారావు, ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాష్ రెడ్డి సంతోష్ కుమార్, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మాజీ కౌన్సిలర్ గోరేటి శ్రీను, ఏజాస్, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామకాంత్, నాయకులు సంజీవ్ యాదవ్, బచ్చు రామకృష్ణ, భూపతిరెడ్డి, పాండురంగారెడ్డి,రేష్మ బేగం, దున్న భాస్కర్, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

## పిఎంజెఎఫ్ లయన్ డా. సి.హెచ్.వి శివప్రసాద్ పిడిజి

### తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లయన్ సంగం వెంకట పుల్లయ్య మైక్ సెట్ వితరణకు హామీ





**కొత్తగూడెం, నవంబర్ 17(నినాదం):** యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని, చదువుతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని పిఎంజెఎఫ్ లయన్ డా. సి. హెచ్.వి శివప్రసాద్ పిడిజి అన్నారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యువ వికాసం, రోడ్డు భద్రత మొదలైన నాటి కార్యక్రమంపై కళాశాల ప్రిన్సిపాల్ ఫణీంద్ర భాను అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఎం.జె.ఎఫ్ లయన్ డాక్టర్ శివప్రసాద్ హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీబీవో అధ్యక్షులు, లయన్స్ క్లబ్, ఎం.వీల లయన్ వెంకట పుల్లయ్య వారి తల్లిదండ్రులు సంగం. శంభయ్య, తిరుపతమ్మ వర్ధంతి సందర్భంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారు. శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల మానసిక స్థితి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పై గౌరవ మర్యాదలు గురించి, భవిష్యత్తులో యువత యొక్క ప్రాధాన్యత సమాజంపై ఎలా ఉంటుంది, అనే అంశాలపై అనర్గళంగా వివరించారు. అనంతరం టీబిపి అధ్యక్షులు వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ కళాశాలకు మైక్ సెట్ వితరణగా ఇస్తానని చెప్పడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పలు విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె. కిరణ్, బి. విఠలం, జె.వి.ఎల్. ప్రసన్న, బి.శ్రీరాములు, బి.రాజు, ఎం. కళావతి, రంజిత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కల్వకుర్తి, (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని ఏడు 33/11 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. జూపల్, సిరసనగండ్ల, వెల్దండ, వంగూర్, కల్వకుర్తి-1, జకినాలపల్లి, మార్చాల సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కి బోయిన వేణు జన్మదిన శుభాకాంక్షలు



**పాలేరు,నవంబర్. 17.( నినాదం):** సోమవారం,హైదరాబాద్‌లో నూతనంగా ఎన్నికైన జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజలి దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# బెజుగం శ్రీకృతికి బాలరత్న అవార్డు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం) :** నిజామాబాద్ జిల్లాకు చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి బెజుగం శ్రీకృతి హైదరాబాద్ మేడిపల్లి స్కూల్ లో 5వ తరగతి చదువుతుంది. హైదరాబాద్ లో కళాకార్ తెలుగు టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలరత్న అవార్డ్ కార్యక్రమంలో సీనియర్ కమెడియన్ డైరెక్టర్ సయిద్ మీర్, సినీ హీరోయిన్ ట్వింకల్ కపూర్, బిగ్ బాస్ ఫేమ్ కిరాక్ సీత, ప్రముఖ టీవీ సీరియల్ ఆర్టిస్ట్ చేతుల మీదుగా "బాలరత్న- 2025 అవార్డ్" అందుకున్నారు. బెజుగం శ్రీకృతి ఎన్నో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి చాల అవార్డులను అందుకుంది.

# భద్రాద్రిలో "సోలార్" విప్లవానికి నాంది

## ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంక్ లోన్ అవకాశం

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:-1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత వహించవు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరఫున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఈ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@clindia.com 7. ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో **05-12-2025న లేదా అంతకు ముందు** చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయ డోర్ నం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నం. 1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. చివరిగా **05-12-2025 సాయంత్రం 05:00 గంటలలోపు** పంపాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి (పైన పేర్కొన్న విధంగా)" అని వ్రాయాలి. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలల్లో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం స్వయంచాలకంగా ప్రతిసారీ 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్లు అతనే చేసినట్టుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం డోర్ నంబర్ 54-16-3/1, 3వ అంతస్తు సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నంబర్ 1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్ దగ్గర, విజయవాడ-520008 కు ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది. మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్లీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయంలో) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి, లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు వేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు. ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే %ఇ%-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సేవా ప్రదాత వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుది, కట్టుబడి మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్టుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: **శ్రీ ఎం. రామ కృష్ణ మూర్తి, మొబైల్ నం. 9515154512.** 25. ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 15 (పదిహేను) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ, తేదీ: 18-11-2025, సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

సంపాదకీయం

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిరదన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడిరది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

**హైదరాబాద్,నవంబర్17(నినాదం):**

పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు.

రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు చేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడిరచారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడిరచారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడిరచారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# ప్రగతికి సోపానాలు_ తెలంగాణ రహదారులు



:నేటి ఆధునిక ప్రపంచంలో రవాణా రంగం ఎంతో ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ఒక దేశ ఆర్థిక సాంఘిక జీవన పరిస్థితులు ఆ దేశంలో ఆ ప్రాంతంలో ఉన్న రవాణా అభివృద్ధి పైనే ఆధారపడి ఉంటాయి. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ దేశంలోని, రాష్ట్రంలోని వివిధ రంగాలను సమన్వయం చేసి ఉత్తేజపరచడానికి ఈ రవాణా రంగం ఎంతగానో తోడ్పడుతుంది. వస్తువులను ప్రజలను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేర్చడాన్నే రవాణా అంటారు. ఉత్పత్తి సంస్థల నుండి వస్తువులను వినియోగదారులకు చేర్చడానికి రవాణా సౌకర్యాలు బాగా ఉపయోగపడుతున్నాయి. అభివృద్ధికి ముఖ్య కారణం మెరుగైన రవాణా వ్యవస్థ. దేశంలో పంచవర్ష ప్రణాళికలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత మౌలిక సౌకర్యాల కల్పనలో ప్రాథమికత వల్ల రవాణా మార్గాల ఆవశ్యకత ఎంతో కీలకపాత్ర పోషించింది. పారిశ్రామికీకరణ ఆర్థిక అభివృద్ధిని మౌలిక రంగ సౌకర్యాలలో రవాణా రంగం అభివృద్ధి పరచడం ఎంతగానో అవసరం. వ్యవసాయం వాణిజ్యం పరిశ్రమలు విద్య మొదలైన అన్ని రంగాలలో అభివృద్ధికి రవాణా చాలా అవసరం.

రవాణారంగం: మొట్టమొదటి రోడ్డు రవాణా ప్రణాళిక 1943 వ సంవత్సరంలో తయారు చేశారు. దీనిని నాగపూర్ ప్రణాళిక అంటారు. రహదారులలో ముఖ్యంగా జాతీయ రహదారులు.రాష్ట్రంలో జాతీయ రహదారులు 400 కిలోమీటర్లు విస్తరించాయి. ప్రతి సంవత్సరం వీటి అభివృద్ధికి బడ్జెట్లో కొంతమేర కేటాయింపులు జరపడం వల్ల వాటి పొడవు వెడల్పులలో కొంత అభివృద్ధి జరుగుతుంది. తెలంగాణలోని అన్ని రహదారుల పొడవు 27,474 కిలోమీటర్లు. తెలంగాణ రాష్ట్ర జాతీయ రహదారులు 20741 కిలోమీటర్లు. రాష్ట్ర రహదారులు 346 కిలోమీటర్లు. జిల్లా ప్రధాన రోడ్లు 12,440 కిలోమీటర్లు. గ్రామీణ రోడ్లు 8847 కిలోమీటర్లు గలవు. తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల ద్వారా 16 జాతీయ రహదారులు పోతున్నాయి. వీటికి అదనంగా కేంద్ర ప్రభుత్వం 285 కిలోమీటర్ల మేర 3 క్షేత్ర జాతీయ రహదారులను ప్రకటించింది. ఇందులో ఏడవ నెంబర్ రహదారి ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ హైదరాబాద్ మహబూబ్నగర్ల ద్వారా కన్యాకుమారి వరకు కలదు. ఈ జాతీయ రహదారి నాగపూర్ హైదరాబాద్ బెంగళూరు నగరాలను కలుపుతుంది. 9వ నెంబర్ జాతీయ రహదారి బొంబాయి బెంగళూరులో కలుపుతూ పూనా హైదరాబాద్ విజయవాడల ద్వారా ప్రయాణిస్తుంది. ఈ రహదారిలో గల ప్రధాన నగరాలు జహీరాబాద్ హైదరాబాద్, నార్కట్పల్లి, సూర్యాపేట, కోదాడ, విజయవాడ, మచిలీపట్నం,

రాష్ట్రీయ రహదారులు: ముఖ్యంగా జిల్లా ముఖ్య పట్టణాలను రాష్ట్ర రాజధానితో కలుపుతాయి. వీటి పొడవు 2415 కిలోమీటర్లు. తెలంగాణ అభివృద్ధిలో రాష్ట్రీయ రహదారులు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. రహదారులు అభివృద్ధికి సూచికలు.

జిల్లా రహదారులు: జిల్లా రహదారులు జిల్లాలోని ఉత్పత్తి ప్రాంతాలను మార్కెట్ కేంద్రాలను ప్రధాన పట్టణాలను జాతీయ రహదాలను రైల్వే స్టేషన్లను కలిపే ప్రధాన రహదారులు. రాష్ట్రంలో వీడిపడవు 1279 కిలోమీటర్లు. గ్రామీణ రహదారి గ్రామాలకు మండల కేంద్రాలకు జిల్లా రహదారులతో కలిపే రహదారులు. ఇవి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉంటాయి. వీటి పొడవు సుమారు 2500 కిలోమీటర్లు. రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధి ఎక్కువగా ఎన్ హెచ్ ఏ హై, పీఎం జిఎస్ వై లపై ఆధారపడి అభివృద్ధి పరుస్తుంది. రాష్ట్రంలో రోడ్లు విస్తరణ నిర్మాణం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాముఖ్యమిచ్చి కొంతకాలంగా వీటిని జిల్లా పరిషత్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుస్తుంది. రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా రవాణా వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్ల విస్తరణ అభివృద్ధికి తగులు తగిన చర్యలు తీసుకుంటుంది. జిల్లాల వారిగా జాతీయ రహదారులు మహబూబ్నగర్ జిల్లాలో 433 కిలోమీటర్లు, హైదరాబాదులో 444 కిలోమీటర్లు, కలవు. రాష్ట్ర రహదారులు కరీంనగర్ జిల్లా 3644 కిలోమీటర్లతో అత్యధికంగా, హైదరాబాద్ 174 కిలోమీటర్లతో అల్ప స్థానంలో కలదు. పంచాయతీరాజ్ రోడ్లలో మహబూబ్నగర్ 10380 కిలోమీటర్లు, రంగారెడ్డి జిల్లాలో 4363 కిలోమీటర్లతో దిగిన గలదు. మొత్తం మీద మహబూబ్నగర్ జిల్లా 19923 కిలోమీటర్లతో ప్రారంభ స్థానంలో ఉండగా 13412 కిలోమీటర్లతో నల్గొండ జిల్లా రెండో స్థానంలో 215 కిలోమీటర్లతో హైదరాబాద్ జిల్లా చివరి స్థానంలో గలదు.

హైదరాబాద్ రహదారి ఔటర్ రింగ్ రోడ్డు: జవహర్లాల్ నెహ్రూ బాహ్య వలయ రహదారి వలయం 158 కిలోమీటర్ల తో 8 లైన్లో హైదరాబాద్ నగరం చుట్టూ విస్తరించి ఉంది. ఇది జపాన్ ఆర్థిక సంస్థ సహకారంతో నిర్మించడం జరిగింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వేగవంతమైన ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దారు. ఇది ఎన్ హెచ్ 9 మరియు ఎన్ హెచ్ సెవెన్ ను మరియు రాష్ట్రంలోని ప్రధాన రహదారులు అయిన వికారాబాద్ శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ రహదారులతో అనుసంధానం గావించడం జరిగింది. ఈ ఎక్స్ప్రెస్ మార్గం 33 రేడియల్ రోడ్లతో అనుసంధానమై ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కాజీపేట వరంగల్ హనుమకొండలను కలుపుతూ 31 కిలోమీటర్ రోడ్డు నిర్మించుటకు ప్రణాళిక చేసింది. ఈ రోడ్డు మణికొండ, కాజీపేట, ములుగు, నరసింహులుపేట, ద్వారా పోతుంది హైదరాబాదులోని పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ హైవే 11.6 కిలోమీటర్లలో అతిపెద్ద ఫ్లై ఓవర్గా చరిత్రలోకి ఎక్కింది. ఈ ఫ్లై ఓవర్ వల్ల ఎయిర్ పోర్టుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా మెహందీపట్నం నుండి నుండి అరాంగర్ వరకు ఈ మార్గం గుండా వెళ్ళవచ్చు. ఈ విధంగా రవాణా రంగంలో రహదారి రంగంలో తెలంగాణ తన అభివృద్ధిని చాటుతూనే ఉంది. మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రాధాన్యతల ఇస్తూనే కేంద్ర రహదారుల అభివృద్ధికి సహకరిస్తుంది అనడంలో సందేహం లేదు.

**పందిరి: శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజె ( జర్నలిజం) , పిజిడిసిజే (జర్నలిజం), ఉస్మానియా యూనివర్సిటీ**





### పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

### సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం**
**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

హైదరాబాద్, నినాదం: సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్బ్రతీ వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహాకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండిరచారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

(ఆధ్యాత్మిక చింతన )

కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.



హిందూపురం వైఎస్ఆర్సీపీ

# కార్యాలయంపై దాడి

## దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడలో నిరసనలు




కాకినాడ,నవంబర్ 17(నినాదం): హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైయస్ఆర్ సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ బాలజి చెరువు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ హిందూపురంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. ఇలాంటి దాడుల సంస్కృతి రాష్ట్రంలో మంచిది కాదని ప్రభుత్వం వెంటనే దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎంపీ తోట నరసింహం, వై.యస్.ఆర్ సిపి ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరి, వై.యస్.ఆర్ సిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడుగు నాగమణి, కాకినాడ సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కాకినాడ జిల్లా, సిటీ అనుబంధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

**అమరావతి,నవంబర్ 17(నినాదం):** ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ కల్పించాలనిఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్కె చిన్నప్ప ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఫలితం దక్కలేదు వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## సౌదీ బస్సు ప్రమాద ఘటపై సిపిఎం దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి




**విజయవాడ,నవంబర్ 17(నినాదం):** సౌదీ అరేబియాలో ఈరోజు తెల్లవారు ఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన మక్కా యాత్రికులు 42 మంది మృతి చెందడం పట్ల సిపిఐ (యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. చనిపోయినవారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందినవారిలో మహిళలు, చిన్నారులున్నట్లు తెలుస్తున్నదని పేర్కొన్నారు. చనిపోయినవారి భౌతికకాయాలను వారి కుటుంబ సభ్యులకు సత్వరమే అందేట్లు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబాలను ఆదుకునేందుకు తగిన నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం) విజ్ఞప్తి చేసింది.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ చింతమను బోయ బ్రహ్మయ్య తండ్రి చింతమను బోయ సుంకన్న (రుణగ్రహీత), 2. శ్రీమతి చింతమను బోయ కళ్యాణి భర్త చింతమను బోయ బ్రహ్మయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 5-42, ఎదులదేవరబండ, కప్పట్రాళ్ల, దేవనకొండ (మం) కర్నూలు జిల్లా-518465. రుణ ఖాతా నెం.లు AP/KUR/DHNE/A000000006 | 14-08-2025 Rs.9,75,988/- | 12-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ. కొడుమూరు మరియు ఆర్ఓ కర్నూల్, కర్నూల్ జిల్లా, దేవనకొండ మండలం, కప్పట్రాళ్ల జి.పి., ఎదులదేవరబండ గ్రామం లోని వార్డు నెం.5, సర్వే నెం. 407 పైకి లోని 157.88 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 5/42 (అస్సెస్‌మెంట్ నెం: 1082) యావదాస్తి. సరిహద్దులు: 210 చదరపు అడుగుల మట్టి పైకప్పు, తూర్పు: ఈడిగ నరసి గౌడ్ ఇల్లు, దక్షిణం: ఈడిగ వెంకటేష్ స్థలం పశ్చిమం: రాస్తా ఉత్తరం: బోయ రాజు ఇల్లు సరిహద్దులు తెలుపబడిన రిజిస్టర్డ్ సెటిల్మెంట్ డీడ్ నెం: 2302/2023. | | |
| 2 | 1. శ్రీమతి హరిజన గంగమ్మ భర్త హరిజన నాగయ్య (రుణగ్రహీత), 2. శ్రీ హరిజన నాగయ్య తండ్రి హరిజన నారాయణ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం: ఇం.నెం. 7-110, అంబేద్కర్వేది పమిడి, అనంతపురం జిల్లా-515775. రుణ ఖాతా నెం.లు AP/ANP/ANPR/A000000083. | 13-08-2025 Rs.7,38,163/- | 12-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆర్డి అనంతపూర్ మరియు పమిడి యొక్క ఎస్ఆర్డి వార్డ్ నెం:7, అంబేద్కర్ కాలనీ, పామిడి పంచాయతీ, పామిడి మండలం, అనంతపురం జిల్లా, బాబు వివరాలు సర్వే నెం. ఎకరాలు సర్కారుకుష్కీ 9593/ఏ, 56-54 పైకి ఓపెన్ స్పేస్ ఐటం నెం:1 డోర్ నెం. 7/110, అస్సెస్‌మెంట్ నెం:1157001510, డోర్ నెం:7/110ఏ, అస్సెస్‌మెంట్ నెం:1157001511, హెచ్ఎస్సి నెం:7211323007728. తూర్పు: రోడ్డు, దక్షిణం: ఆర్ఎం జాక్‌పాట్ మారయ్య ఇల్లు, పశ్చిమం: ఆదినారాయణ ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు, ఇంటి స్థలం కొలతలు 118 చదరపు గజాలు, తూర్పు- వెస్ట్రన్: 36 అడుగులు లేదా 10.98 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 29 1/2 అడుగులు లేదా 8.997 మీటర్లు, ఐటెం నెం:1 ఇంటి కొలతలు, డోర్ నెం:7/110, అస్సెస్‌మెంట్ నెం:1157001510, హెచ్ఎస్సి నెం:7211323007728. తూర్పు- పడమర: 36 అడుగులు లేదా 10.98 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 20 అడుగులు లేదా 6.100 మీటర్ల విస్తీర్ణం: 720 చదరపు అడుగులు. ఐటం నెం.2 యొక్క కొలతలు: ఇల్లు. డోర్ నెం. 7/110ఏ, అస్సెస్‌మెంట్ నెం. 1157001511, హెచ్ఎస్సి నెం. 7211323007728. తూర్పు- పడమర: 36 అడుగులు లేదా 10.98 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 9 1/2 అడుగులు లేదా 2.897 మీటర్ల విస్తీర్ణం: 342 చదరపు అడుగులు. | | |
| 3 | 1. శ్రీ బోయ కత్తి వెంకప్ప తండ్రి నారిసి రెడ్డి కత్తి (రుణగ్రహీత), 2. శ్రీమతి కత్తి పద్మ భర్త బోయ కత్తి వెంకప్ప (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం: ఇం.నెం. 3-36, కోదలకుంట (గ్రా) కౌతాళం (మం), కర్నూల్ జిల్లా- 518333. రుణ ఖాతా నెం.లు AP/KUR/NDKT/A000000082. | 14-08-2025 Rs.10,80,630/- | 13-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: కర్నూలు జిల్లా, కౌతలం మండలం, పొదలకుంట్ల గ్రామం మరియు జిపి పరిధిలోని 75 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఇం.నెం: 3-36, ఎస్.నెం. 22 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు దక్షిణం: రోడ్డు, పశ్చిమం: వెంకప్ప స్థలం ఉత్తరం: వెంకోభ ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ దండినగ్గల్ల ఓబులేసు తండ్రి దండినగ్గల్ల ఓబులేసు (రుణగ్రహీత), 2. శ్రీమతి దండినగ్గల్ల జయలక్ష్మి భర్త దండినగ్గల్ల ఓబులేసు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం: ఇం.నెం. 9-16-10, ఎస్.వి.నగర్, ఆళ్లగడ్డ (గ్రా & మం), కర్నూలు జిల్లా-518543. రుణ ఖాతా నెం.లు AP/KUR/KURL/A000001103. | 14-08-2025 Rs.6,75,529/- | 17-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ మండలం, ఆళ్లగడ్డ గ్రామం మరియు పంచాయతీ, ఎస్.వి.నగర్, బ్లాక్ నెం.16, నూతన వార్డు నెం. 17, పాత వార్డు నెం.9, సర్వే నెం. 356/బిలో విస్తీర్ణం 56.69 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి గల ఇం.నెం. 9-16-11/2 గల ఖాళీ భూమి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నదిమింటి ఓబులేసు ఇల్లు దక్షిణం: నగర పంచాయతీ రోడ్డు పశ్చిమం: సాగినల నాగన్న ఇల్లు ఉత్తరం: భవానీ హాల్ మరియు కాంపౌండ్ వాల్ తూర్పు నుండి పడమర 13 అడుగులు లేదా 3.96 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం 39 1/4 లేదా 11.97, మొత్తం: 56.69 చదరపు గజాలు లేదా 510.21 చదరపు అడుగులు. భవనము కొలతలు: తూర్పు నుండి పడమర 13 అడుగులు లేదా 3.96 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు: 29 అడుగులు లేదా 8.845 మీటర్లు, భవనం ఏరియా 377 చదరపు అడుగులు. పైన పేర్కొన్న ఆస్తి నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఆళ్లగడ్డ రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో ఉంది. | | |
| 5 | 1. శ్రీ ఈరపోగు శేఖర్ తండ్రి ఈరపోగు లచ్చన్న (రుణగ్రహీత), 2. శ్రీమతి ఈరపోగు అరుణక్క భర్త ఈరపోగు శేఖర్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: నివాసం: ఇం.నెం. 7-143-2, పోలకల్ (గ్రా) సి బెళగల్ (మం), కర్నూల్ జిల్లా- 518462. రుణ ఖాతా నెం.లు AP/KUR/NDKT/A000000102. | 14-08-2025 Rs.15,17,247/- | 12-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ. కోడుమూరు మరియు ఎస్‌డిఓ. కర్నూలు, గొనెగండ్ల మండలం, గొనెగండ్ల గ్రామం మరియు జిపి, సర్వే నెం. 482/ఏలోని 212.33 చ.గ.ల విస్తీర్ణము గల హరిజనవాడ, 4వ వార్డు, ఇం.నెం. 4-226-1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యశోద ఇల్లు దక్షిణం: రంగన్న ఇల్లు పశ్చిమం: పంద్లమునెమ్మ ఇల్లు ఉత్తరం: రోడ్డు మరియు మెయిన్ రోడ్ | | |
| 6 | 1. శ్రీ పూలదాసు విజయ్ కుమార్ తండ్రి పి.యేసుదాసు (రుణగ్రహీత), 2. శ్రీమతి పూలదాసు యేమిలమ్మ భర్త పూలదాసు విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత). 3. శ్రీ పూలదాసు క్లయిమెంట్ తండ్రి పూలదాసు విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత). అందరి నివాసం: ఇం.నెం. 5-158, పోలకల్ (గ్రా), సి.బెళగల్ (మం), కర్నూలు జిల్లా- 518462. రుణ ఖాతా నెం.లు AP/KUR/KURL/A000000946. | 14-08-2025 Rs.6,38,337/- | 12-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: కర్నూలు జిల్లా ఎస్ఆర్ఓ. గూడూరు పట్టణం మరియు మండలం, డోర్ నెం: 5-158, 53.38 చదరపు గజాలు, సర్వే నెం.345 లోని స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి ఇల్లు 480.48 చదరపు అడుగులు. తూర్పు : రోడ్డు దక్షిణం : రోడ్డు పడమర : దుబ్బన్న ఉత్తరం : పూలదాసు అనుక్ ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ రాజుపాడి మనోహర్ తండ్రి అర్.ఆనందము (రుణగ్రహీత), 2. శ్రీమతి రాజుపోగి సుశీల భర్త రాజుపాడి మనోహర్ (సహ-రుణగ్రహీత). ఇద్దరూ నివాసం: ఇం.నెం. 6-26, పెద్దనెలటూరు (గ్రా) గోనెగండ్ల (మం), కర్నూల్ జిల్లా- 518463. రుణ ఖాతా నెం.లు AP/KUR/YMGR/A000000025. | 14-08-2025 Rs.5,88,730/- | 12-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఎస్ఆర్ఓ. కొడుమూరు మరియు ఎస్ఆర్ఓ. కర్నూలు, కర్నూలు జిల్లా, గొనెగండ్ల మండలం, పెద్దనెలటూరు గ్రామం, వార్డు నెం. 6లో ఉన్న సర్వే నెం. 380 పైకి లోని 72.6 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 6-26, కొత్త ఇంటి నెం: 4-138 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేకలన్న స్థలం దక్షిణం: రాస్తా పడమర: పండ్లమునెమ్మ ఇల్లు ఉత్తరం: కీల బుడ్డన్న స్థలం. | | |
| 8 | 1. శ్రీ వరద రవి కుమార్ తండ్రి వి.సుబ్బ రామయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి వరద శ్రీవాణి కేరాఫ్ వరద రవి కుమార్ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 11-49-3, వాసవి నగర్, శాంతి నగర్, వడ్డేపల్లి (మం), మహబూబ్‌నగర్ జిల్లా, టి.ఎస్.- 509132. రుణ ఖాతా నెం.లు AP/KUR/KURL/A000000261. | 07-07-2025 Rs. 12,68,793/- | 13-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: జోగులాంబ గద్వాల్ జిల్లా, వడ్డేపల్లి మండలం, వడ్డేపల్లి జిపి శివారు, సర్వే నెం. 149 పైకి లోని ఇం.నెం. 11-49/3 యావదాస్తి. తూర్పు- పడమర ఉత్తరం - దక్షిణం విస్తీర్ణం: 234.77 చదరపు గజాలు సరిహద్దులు: ఉత్తరం: విక్రేతల స్థలం దక్షిణం: 10 అడుగుల రోడ్డు తూర్పు: 20 అడుగుల రోడ్డు పశ్చిమం: కె. కురువ కృష్ణ ప్లాట్. | | |

ప్రదేశం: కర్నూల్, తేది: 18-11-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
రిజిస్టర్డ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి. సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ చిన్న బాల రాజు పల్లపు ....రుణగ్రహీత, 2. శ్రీమతి సులోచన పల్లపు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 5-167ఏ, సంపత్ నగర్, మార్టూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523301. రుణ నెం. AP/VWD/VJDA/A000001412. రూ. 11,00,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 11,33,121/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ రిజిస్ట్రార్ జిల్లా, మార్టూరు మం॥, మార్టూరు గ్రామ పంచాయతీ ఏరియా, మార్టూరు గ్రా॥ లోని డి.నెం. 601/సి1 వద్ద 121 చ॥గ॥ల విస్తీర్ణములో 531 చ॥అ॥ల ఆర్‌సిసి భవనము & 143 చ॥అ॥ల ఏసిసి షెడ్, అసెస్‌మెంట్‌నెం. 2316, డోర్ నెం. 7-269 ఉన్న నిర్మాణాలతో ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బండారు సుబ్బారావ్ కు చెందిన ఇల్లు 66 అడుగులు, దక్షిణం: బజారు 16.5 అడుగులు, పడమర: కొంతవరకు పల్లపు అంకమ్మరావ్ మరియు పల్లపు సులోచనల మధ్య ఉమ్మడి ఇంటి గోడ మరియు కొంతవరకు ఉమ్మడి స్థలం, 66 అడుగులు, ఉత్తరం: కుంచపు ఏడుకొండలుకు చెందిన ఇల్లు, 16.5 అడుగులు. | | |
| 2 | 1. శ్రీ దేవరకొండ వెంకటసుబ్బయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ లక్ష్మి దేవరకొండ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 7-93/1, చవితిపాలెం, గణపవరం, నాదెండ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522619. రుణ నెం. AP/VWD/VJDA/A000001301. రూ. 8,00,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 8,16,986/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: ఐటం నెం. 1: చిలకలూరిపేట, నాదెండ్ల మం॥, గ్రామపంచాయతీ గ్రా॥ వద్ద గ్రామకంఠం, డోర్ నెం. 7-93 ఆవరణలోని ఖాళీ స్థలంలో 260.426 చ॥గ॥లు లేదా 217.71 చ॥మీ॥లతో డి.నెం. 534/1, అసెస్‌మెంట్ నెం. 1350 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: డ్రైనేజ్ కాలవ - 34.08 అడుగులు, దక్షిణం: ఏ-షెడ్యూల్ ఆస్తి - 69.10 అడుగులు, పడమర: పంచాయతీ రోడ్డు - 32.6 అడుగులు, ఉత్తరం: ఆదిమూలపు రహేలు ఆస్తి - 70.0 అడుగులు. ఐటం నెం. 2: చిలకలూరిపేట, నాదెండ్ల మం॥, గ్రామపంచాయతీ గ్రా॥ వద్ద గ్రామకంఠం వద్ద 192.823 చ॥గ॥లు లేదా 161.20 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 508.0 చ॥అ॥ల ఆర్‌సిసి భవనములోని డి.నెం. 534/1, పాత డోర్ నెం. 7-91-3/2 మరియు కొత్త డోర్ నెం. 12-50, పాత అసెస్‌మెంట్ నెం. 3682 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు - 31.6 అడుగులు, దక్షిణం: బత్తుల వెంకన్న ఆస్తి - 63.0 అడుగులు, పడమర: తాతగిరి ప్రకాష రావ్ ఆస్తి - 25.4 అడుగలు, ఉత్తరం: తెలగతొటిబాబు ఆస్తి - 59.0 అడుగులు. 1వ మరియు 2వ ఐటముల మొత్తం విస్తీర్ణం 453.249 చ॥గ॥ల ఇంటి స్థలం, ఇందులో 508.0 చ॥అ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి భవనము. | | |
| 3 | 1. శ్రీమతి మాలపోలు చిట్టెమ్మ ....రుణగ్రహీత, 2. శ్రీ మాలపోలు పెద్ద హనుమంతరావు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 3-374/1, చిన్నకంచెర్ల, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, వినుకొండ, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522649. రుణ నెం. AP/GNT/GNTR/A000000265. రూ. 7,00,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 6,77,375/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప జిల్లా, శావల్యపురం మం॥, చినకంచర్ల గ్రామపంచాయతీ ఏరియా, పిచికలపాలెం గ్రా॥, గ్రామకంఠం డి.నెం. 340, డోర్ నెం. 2-133, 112.43 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: ఆర్.సి.సి. 300: తూర్పు: పంచాయితీ రోడ్డు, దక్షిణం: మాలపోలు పెద్ద మోషే ఇల్లు, పడమర: సల్లూరి యెసోబుకి చెందిన స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. పై సరిహద్దుల పరిధిలో 112.43 చ॥గ॥లు లేదా 94.441 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంతో పాటు ఆర్‌సిసి డాబా గృహము. | | |
| 4 | 1. శ్రీ ముద్ద రవి కుమార్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ముద్ద సునీత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-120, బాబూజీ నగర్, గుడ్ మెన్ పేట, గుడివాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521301. రుణ నెం. AP/VWD/GDVD/A000000165. రూ. 5,04,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 5,06,082/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: కృష్ణా జిల్లా, గుడివాడ ఎస్.ఆర్.ఓ. పరిధి, గుడివాడ మునిసిపాలిటీ ఏరియా, 1వ వార్డు, గూడెం పేట, డోర్ నెం: 1/120, అసెస్‌మెంట్ నెం: 1068001889, గుడివాడ తాలూక్ ఆర్. సర్వే నెం: 295, 48 చ॥గ॥ల విస్తీర్ణము, స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం యావదాస్తి. కొలతలు మరియు సరిహద్దులు: ఉత్తరం: మునిసిపల్ రోడ్, దక్షిణం: వేమవరపు దేవ సహాయం ఆస్తి, తూర్పు: ముద్ద విజయ కుమార్ ఆస్తి, పడమర: ముద్ద సువర్ణ ఆస్తి. | | |
| 5 | 1. శ్రీ నూతలపాటి హనుమంత రావు ...రుణగ్రహీత, 2. శ్రీమతి సుజాత నూతలపాటి ...సహ - రుణగ్రహీత, 3. శ్రీ తరుణ్ కుమార్ నూతలపాటి ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: 1-96/ఏ, రాజుపాలెం, పెదనందిపాడు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522235. రుణ నెం. AP/VWD/VJDA/A000001157. రూ. 5,01,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 5,23,123/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: పల్నాడు జిల్లా - నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా - చిలకలూరిపేట ఉప జిల్లా -గుంటూరు జిల్లా -పెదనందిపాడు మం॥ - రాజుపాలెం గ్రా॥ - రాజుపాలెం గ్రామపంచాయతి - ఎస్.నెం. 187/1 లో 292.5 చ॥గ॥ల విస్తీర్ణం, దీనిలో డోర్ నెం. 2-37, అసెస్‌మెంట్ నెం. 147, ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 32.6 అడుగులు, దక్షిణం: నూతలపాటి హనుమంతరావుకు చెందిన ఇంటి స్థలం - 81 అడుగులు, పడమర: మగులూరి సుధాకరబాబుకు చెందిన స్థలం - 32.6 అడుగులు, ఉత్తరం: మగులూరి సుధాకరబాబుకు చెందిన స్థలం -81 అడుగులు. సరిహద్దుల లోపల 292.5 చ॥గ॥ల విస్తీర్ణం, అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో కూడిన ఆర్‌సిసి ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ పద్మారావు చల్లా ...రుణగ్రహీత, 2. శ్రీమతి కోటేశ్వరమ్మ చల్లా ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 21-6-294, చంద్రబాబు నాయుడు కాలనీ, 3వ లైన్, కోడెల స్టేడియం దగ్గర, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522601. రుణ నెం. AP/GNT/GNTR/A000000334. రూ. 7,50,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 6,22,179/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: పల్నాడు జిల్లా, నరసరావుపేట ఉప జిల్లా, నరసరావుపేట మున్సిపాలిటీ ఏరియా, నరసరావుపేట గ్రా॥, టి.ఎస్. నెం. 3/4లో, 60 చ॥గ॥ల స్థలం విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: చెరుకూరి కృష్ణయ్య మరియు ఇతరుల ఇల్లు - 30 అడుగులు, దక్షిణం: మున్సిపల్ బజార్ - 18 అడుగులు, పడమర: దేవర రామంజమ్మ ఇల్లు - 30 అడుగులు ఉత్తరం: చెరుకూరి కోటమ్మ ఇల్లు - 18 అడుగులు. | | |
| 7 | 1. శ్రీమతి పావులూరి శారద ....రుణగ్రహీత, 2. శ్రీ పావులూరి వెంకట శ్రీను ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 2-67,3, తిమ్మాపురం, ఎడ్లపాడు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522233. రుణ నెం. AP/GNT/GNTR/A000000706. రూ. 13,99,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 13,65,580/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా మరియు చిలకలూరిపేట ఉప-జిల్లా పరిధిలోని ఆస్తి. పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట ఎస్.డి., ఎడ్లపాడు మం॥, తిమ్మాపురం గ్రామ పంచాయతీ, తిమ్మాపురం గ్రా॥, డి.నెం. 285, డోర్ నెం. 1-208, తిమ్మాపురం పంచాయతీ, ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి.సరిహద్దులు: తూర్పు: వంగ పేరిరెడ్డి మరియు ఇతరుల స్థలం, దక్షిణం: పావులూరి అప్పారావ్ ఇంటి గోడ, పడమర: బజార్, ఉత్తరం: అమరనేని నరసింహారావు స్థలం. సరిహద్దుల లోపల 191.33 చ॥గ॥లు లేదా 160.69 చ॥మీ॥ల స్థలం మరియు 1007 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, దాని అన్ని ఫిక్చర్లు, ఫిట్టింగ్‌లు, ప్యాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులు. | | |
| 8 | 1. శ్రీ రజాక్ అబ్దుల్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి పర్విన్ అబ్దుల్ ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి హబీబున్నీసా అబ్దుల్ ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 6-124, వసంతనగర్ కట్ట, తాడిగడప, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521137. రుణ నెం. AP/VWD/VJDA/A000001400. రూ. 18,50,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 18,84,842/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ పటమట, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపల్ ఏరియా, తాడిగడప గ్రా॥ లో ఉన్న ఆర్ఎస్ నెం. 25/4 వద్ద 400.88 చ॥గ॥ల స్థలంలో 26.725 చ॥గ॥ల అవిభాజ్య ఉమ్మడి వాటాలో 1/15వ వంతు ఆస్తి, డోర్ నెం. 9-24 దగ్గర "శ్రీ సాయి టవర్స్" అని పిలువబడే భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 2 ను కలిగి ఉన్న నిర్మాణాలతో (ఇంటి పన్ను ప్రకారం డోర్ నెం. 5-8-1223, అసెస్‌మెంట్ నెం. 1192024704) యావదాస్తి. స్థలం సరిహద్దులు: తూర్పు: మేడసాని జగన్ మోహన్ రావ్‌కు చెందిన స్థలం -32.0 అడుగులు, దక్షిణం: మునగపాటి ఇందిర కు చెందిన ఆస్తి - 114.0 అడుగులు, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు 32.0 అడుగులు, ఉత్తరం: మొహమ్మద్ అబ్దుల్ ఖలీద్ కు చెందిన ఆస్తి - 111.6 అడుగులు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 1, దక్షిణం: మునగపాటిఇంది కు చెందిన ఆస్తి, పడమర: మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం: కామన్ ప్యాసేజ్. ఈ పైన పేర్కొన్న నాలుగు సరిహద్దులలో 943.35 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా, 50 చ॥అ॥ల కామన్ ఏరియా, 20 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా, దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 9 | 1. శ్రీమతి సంపెంగుల ఎం ప్రియదర్శిని ...రుణగ్రహీత, 2. శ్రీమతి పుల్లగూర శృతి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 10-338, రెంటచింతల గ్రామం, రెంటచింతల మండలం, ఆంధ్రప్రదేశ్ - 522421. రుణ నెం. AP/GNT/GNTR/A000000451. రూ. 5,00,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 4,96,884/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: గుంటూరు జిల్లా, చేబ్రోలు ఉప జిల్లా, వడ్లమూడి పంచాయితీ ఏరియా, వడ్లమూడి గ్రా॥, డి.నెం. 77/4, జి బ్లాక్ నెం. 12, డోర్ నెం. 12-55, ఆర్‌సిసి డాబా గృహముతో కూడిన 82.5 చ॥గ॥ల అనెక్స్‌టెంటెంట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పోతర్లంక వాణి ఆస్తి - 20.0 అడుగులు, దక్షిణం: పుల్లగూర చల్లా పుల్లయ్య ఆస్తి-37.10 అడుగులు, పడమర: పుల్లగూర రామ స్వామి ఆస్తి-20.4 అడుగులు, ఉత్తరం: పుసుకూరి చిన్నమయి కొంత వరకు ఆస్తి మరియు అక్కడి నుంచి 4.6 అడుగుల వెడల్పు రోడ్డు-35.11 అడుగులు. | | |
| 10 | 1. శ్రీ శశిధర్ ఇంతేటి ...రుణగ్రహీత, 2. శ్రీమతి కుమారి ఇంతేటి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 6-47, 8వ వార్డు, ముదునూరు, హరిజనవాడ, ఆర్‌సిఎం చర్చి దగ్గర, విజయవాడ రూరల్, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521216. రుణ నెం. AP/VWD/VJDA/A000000708. రూ. 6,00,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 5,82,898/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ ఉయ్యూరు, ఉయ్యూరు మం॥, ముదునూరు గ్రా॥, ముదునూరు గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 1087, డోర్ నెం. 5-54, ఆర్ఎస్ నెం. 687/1లో 294 చ॥గ॥లు లేదా 245.82 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ భవనముతో కూడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రుద్రపాటి రవి కుమార్ మరియు డెక్క బలి లకు చెందిన ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: చింతపల్లి కృష్ణ మరియు దోమతోటి బాబి కిరణ్ కు చెందిన ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ షేక్ రఫీ ...రుణగ్రహీత, 2. శ్రీమతి నసిమా షేక్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 24-23-61, 12/2వ లైన్, నల్లచెరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 522003. రుణ నెం. AP/VWD/VJDA/A000001319. రూ. 12,40,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 12,45,081/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంకిరెడ్డిపాలెం గ్రామం డి.నెం. 202/ఏ, ఏ. 1-04 సెంట్లలో ఏ. 3-32 సెంట్లు 137-6 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉత్తర దిశలో 45-8/9 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉంది. స్థలం యొక్క స్థలం మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 1021124756, ఆర్‌సిసి యొక్క సమీప డోర్ నెం. 25-25-45 భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి - 14'-0", దక్షిణం: వల్లంశెట్టి జానకి ఆస్తి - 29'-6", పడమర: రోడ్డు - 14'-0", ఉత్తరం: అయితినేని ఆదిలక్ష్మి ఆస్తి - 29'-6". ఈ సరిహద్దులలో 45-8/9 చ॥గ॥లు లేదా 38-17 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములో ఆర్.సి.సి. భవనం, తలుపులు, కిటికీలు, ద్వారాలు, ఎలక్ట్రిసిటీ, వినియోగదారుల కనెక్షన్, నీటి కుళాయి కనెక్షన్ మొదలైన వాటి యొక్క ఎస్.సి. నెం. 1113216001491. | | |
| 12 | 1. శ్రీ శివాజీ కుందేటి ...రుణగ్రహీత, 2. శ్రీమతి సువార్త కుందేటి ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 7-83, వణుకూరు గ్రామం, పెనమలూరు మండలం, కంకిపాడు, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 521151. రుణ నెం. AP/VWD/BENZ/A000000927. రూ. 6,50,000/-. | 05-11-2025 | 06/11/2025 & 06-11-2025 నాటికి రూ. 6,52,916/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి యొక్క షెడ్యూల్: కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము, పెనమలూరు మం॥, వనుకూరు గ్రామ పంచాయతి, వనుకూరు గ్రా॥, ఆర్ ఎస్ నెం. 426/1ఏ వద్ద 98 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఆస్తి డోర్ నెం. 7-54/1, అసెస్‌మెంట్ నెం. 1929 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కుందేటి మోషి కి చెందిన ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: స్టాలిన్ కు చెందిన ఆస్తి, ఉత్తరం: పి వడ్డయ్య కు చెందిన ఆస్తి. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 18.11.2025 ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఎప్పటికి పోతుందీ... భావ దారిద్ర్యం?

ఇతరుల భావాలను ఎవరైనా తీసుకున్నప్పుడు వాటిని ఎక్కడినుండి తీసుకున్నామో చెప్పటం నిజాయి తీపరుల మార్గమే చేస్తారు. ఇతరుల భావాలను గౌరవించే వాళ్ళు చేస్తారు. అలా కాకుండా ఇతరుల భావాలను చదువుకొని తమ భావాలుగా చెప్పుకునే వాళ్ళు కొంతమంది ఉంటారు. వాళ్లకి రెడీమేడ్ మహిమ కావాలి. తాము చెప్పేదానికి ఎలాంటి ఆధారాన్ని ఇవ్వరు. మన పత్రికలు కూడా అత్యధికంగా అటువంటి వాటికి ప్రాధాన్యాన్ని ఇస్తున్నాయి. ఆధారాలు ఇవ్వడానికి దిన పత్రికలేమీ పరిశోధనా పత్రికలు కావు కదా అని సమర్థించుకుంటాయి. తెలంగాణ సమాజాన్ని ఆత్మగౌరవ గొంతుతో పలికించిన వాగ్గేయకారుడు అందెశ్రీ మరణించిన తర్వాత ఇది మరింతగా కనిపించింది. ఆయన గురించి ఒకటి రెండు పుస్తకాలలో సమాచారం ఉన్నప్పటికీ, మరికొన్ని వెబ్‌సైట్లలో లిఖితపూర్వక ఇంటర్వ్యూలు ఉన్నప్పటికీ, వాటన్నిటి కంటే ఆయన వివిధ సందర్భాలలో ఇచ్చిన వీడియో ఇంటర్వ్యూలే ఎక్కువ. వీటన్నిటిలో ఆంధ్రజ్యోతి ఎం.డి. వేమూరి రాధాకృష్ణ గారు చేసిన ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే ప్రోగ్రాం ద్వారా ప్రసారం చేసిన సుదీర్ఘమైన వీడియో ఇంటర్వ్యూ చారిత్రాత్మక ఆధారంగా భావించాలి. ఆ తర్వాత మరికొన్ని టీవీల్లో కూడా అందెశ్రీ చెప్పిన మౌలికమైన భావాలు ఉన్నాయి. ఆయన ఇంటర్వ్యూలలో పునరుక్తి ఎక్కువగా కనిపిస్తుంది. అంటే చెప్పిన విషయాలే అన్ని ఇంటర్వ్యూలలో చెప్పారు. తన జీవితం గురించి చెప్పినవే చెప్పడం ఆ పునరుక్తికి సంబంధించిన విషయం. అందువల్ల ఆంధ్రజ్యోతి ఎం.డి వేమూరి రాధాకృష్ణ గారి ఇంటర్వ్యూ ఎంతో మౌలికంగా భావించాలి. విచిత్రం ఏమిటంటే ఈ ఇంటర్వ్యూలో చెప్పిన అంశాలను కొంత మంది అందెశ్రీ నివాళులు రాస్తూ యథాతథంగా వాడుకున్నారు. తమ స్వీయ విన్నానంతో ఆ భావాలను వ్యాసాలుగా రాసుకున్నారు. కాని ఎక్కడా ఆ ఇంటర్వ్యూ ప్రస్తావించలేదు. ఇది ఒక రకంగా రచయితలుగా వాళ్ళకున్న భావదారిద్ర్యంగా భావించాలి. అందెశ్రీపై వచ్చిన వ్యాసాలను గమనిస్తే మరొక అంశం కూడా బాగా కనిపిస్తుంది. చెప్పిన అంశాలనే రకరకాల వ్యాసాల రూపంలో చెప్పడం. ఇలాంటప్పుడు తమ జీవిత అనుభవాలను ఆధారంగా చేసుకుని ఆయనతో ఉన్న వ్యక్తిగత పరిచయాలను వ్యాసకర్తలు ఒక వ్యాసంగా రాస్తే మౌలిక విషయాలు బయటికి వస్తాయి. ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి గారు అలాంటి ఒక చక్కని వ్యాసాన్ని రాశారు. నిజానికి ఆ వ్యాసం అందెశ్రీ గారు మరణించిన వెంటనే ఫేస్‌బుక్‌లో చదివాను. తర్వాత నిన్న విశాలాంధ్ర దినపత్రిక, సాహిత్య అనుబంధంలో చూశాను. అది మౌలికమైన అంశాలతో కూడింది. కాబట్టి ఫేస్‌బుక్‌లో వచ్చినప్పటికీ, దాన్ని పత్రిక ప్రచురణ చేయడం సమంజసం అనిపించింది. అలాగే, సీతారాం, విల్సన్ రావు, అంబటి సురేంద్రరాజు తదితరులు రాసిన వ్యాసాలలో కూడా కొత్త విషయాలు కనిపిస్తున్నాయి. కొన్ని వ్యాసాలు అయితే కేవలం వికీపీడియా ఇతర భాగాలలో ఉన్న వ్యాసాలను తమ భావాలుగా చెప్పినవే. గత కొంతకాలంగా నా భాగాలలో రాసిన నా వ్యాసాలు కొంతమంది తమ వ్యాసాలుగాను, మరికొంతమంది పేరు మాత్రమే మార్చుకొని శీర్షిక కూడా మార్చుకుంటూ ప్రచురణ చేసుకోవడం, దాన్ని గమనించి ఆ పత్రిక వారికి పంపిస్తే సంపాదకులు వారు వాళ్ళ ప్రశ్నలను దానికి వివరణాన్ని వ్యక్తం చేస్తూ ఉత్తరం రాసారు. ఆ పత్రికలో తర్వాత ఆ వ్యాసకర్త పేరుతో సహా ప్రచురించారు. ఆ సాహిత్యాన్ని ఇండెక్సు వ్యాసాలను ప్రకటన కూడా చేశారు. ఈమధ్య కాలంలో కేవలం వెబ్‌సైట్లలో చూసి రచయిలు తమ కావాలనుకున్నవాళ్ళ భావ దారిద్ర్యం బాగా కనిపిస్తోంది. దీన్ని తమపత్రికల్లో ప్రచురించుకునే ముందు కనీసం సెల్ఫ్ ఇంజన్లో ఒకసారి చెక్ చేసుకునేనా ప్రచురిస్తే బాగుంటుంది.






ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు
పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ
సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్

## తెలుగు మహిళ కారుపై దుండగుల దాడి

**అనంతపురం,నవంబర్ 17(నినాదం):** ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని కారుపై దుండగులు దాడి చేశారు. ఈ మేరకు ఆమె నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ కు పిర్యాదు చేశారు. కాగా సంగా తేజస్విని కారుపై సెప్టెంబరు 9న ఇదివరకే ఒకసారి దుండగులు దాడి చేశారు. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా తిరిగి రెండోసారి ఆమె కారుపై ఆదివారం రాత్రి సమయంలో దుండగులు దాడి చేసినట్లు చెబుతున్నారు. ఐతే ఇటీవల ఆమె మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అవినీతిపై పలు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ దాడుల వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని తేజస్విని వర్గీయులు భావిస్తున్నారు. అయితే పలుమార్లు దాడులకు దిగుతున్న వారిని గుర్తించి పోలీసులు శిక్షించాలని తేజస్విని కోరుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక దొడ్డిదారున ఇలా ఆర్థికంగా దెబ్బతీయాలని చూడడం జరిగింది కాదని ఆమె అన్నారు. పోలీసులు ఫిర్యాదులు స్వీకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సీఐటీయూ నంద్యాల జిల్లా 3వ మహాసభలు

## కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వాలు ... మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ విమర్శలు

**నంద్యాల,నవంబర్ 17 (నినాదం):** కార్పొరేట్లకు బిజెపి కూటమి ప్రభుత్వాలు అనుకూలమని కార్మిక వర్గం చొరవతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాన్నీ ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు.సీఐటీయూ నంద్యాల జిల్లా 3 వ మహాసభలు బేతంచెర్ల లో ప్రారంభమయ్యాయి. మహాసభలు ప్రారంభం సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో మాజీ ఎమ్మెల్యే, సిఐటియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ ఉత్పత్తితో కార్మికుల వేతనాలు ముడి పెట్టాలనే చంద్రబాబు ఆలోచన దుర్మార్గమైందని, ఉన్న పరిశ్రమ మొత్తం ఖర్చుల్లో వేతనాలు ఎంత శతమో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుసుకుంటే ఉక్కు పరిశ్రమ నష్టాలకు కార్మికుల పాత్ర ఉందా లేదా అనేది తెలుస్తుందని ఎం ఏ గఫూర్ అన్నారు. విశాఖ ఉక్కును కాపాడటమంటే కార్మికులను తీసి వేయడం కాదని విశాఖ ఉక్కుకు కేంద్రప్రభుత్వం నుండి గనులు కేటాయింపులు చేస్తే ఆ పరిశ్రమకు సహాయం చేసినవాడిగా చంద్రబాబు నాయుడు చరిత్రల్లో మిగిలిపోతారని గఫూర్ అన్నారు.




ఆ పరిశ్రమను సైల్ లో విలీనం చేస్తే దాని మనుగడ కు గ్యారంటీ ఉంటుందన్నారు. విశాఖ ఉక్కు పట్ల చిత్త శుద్ధి ఉంటే చంద్రబాబు కేంద ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కారం చేస్తే సహాయం చేసినవాడవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు గత 25 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరణ చేయలేదని, దీనిపై సీఎం చంద్రబాబుకు ఎలాంటి శ్రద్ధ లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సెస్సును వారి సంక్షేమానికి కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మల్లించడం కార్మికులపై ప్రేమంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇటీవల సిఐఐ సదస్సు ద్వారా లక్షల కోట్లు పెట్టుబడులు సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదని అపరి శ్రమల్లో పని చేసే కార్మికుల సంక్షేమం పట్ల శ్రద్ద తీసుకోవాలని, ఆ స్పృహ చంద్రబాబు కు లేదని గఫూర్ విమర్శించారు. కేంద్రప్రభుత్వం కార్పొరేట్ అజెండాతో పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చుతూ కార్మికులకు మొండి చెయ్యి చూపించే అజెండా పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మికుల హక్కులను హరించిన మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు వత్తాసు పలుకుతున్నాడన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి కార్మిక చైతన్యంతో పోరాడినప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా క్షేత్రస్థాయిలో కార్మికులను ఐక్యం చేయడంలో సీఐటీయూ ప్రధాన భూమిక పోషించాలని ఎం ఏ గఫూర్ పిలుపునిచ్చారు. ప్రతినిధుల సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఎసు రత్నం, శోభ రాణి , తోట ముద్దులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆలమూరు నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశెట్టారు. మహాసభలో జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం వనభోజనాలలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎచ్ఎంటి కాలనీలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాలలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యమాత్యంగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

### నెమలి అనిల్ కుమార్



**కాప్రా, నవంబర్ 17 (నినాదం) :** తెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింపచేసిన గొప్ప యోధుడు అందెశ్రీ అని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మి నగర్ కాలనీలోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్లో దళితరత్న పీజీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంస్మరణ సభలో నెమలి అనిల్ కుమార్ పాల్గొని అందెశ్రీ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కట్ట నాగరాజ్, అనంత రామ్, మల్లేష్, సాయి సర్, రంగా రెడ్డి, నవీన్ గౌడ్, కోయలకొండ రాజేష్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, రఘు, యాదగిరి, సాయి గౌడ్, శివ, చిన్ని, గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు బాగుచేయాలని వామపక్షాల నిరసన




**వికారాబాద్, నవంబర్ 17(నినాదం):** జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల రోడ్లు పాడై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని వామ పక్ష పార్టీల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణం గుంతల మయమైన రోడ్లు ప్రమాదాలు తప్ప అన్న ఛందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు రోడ్ల విషయంలో మొద్దు నిద్రపోతోందని వారు దుయ్యబట్టారు. ఇప్పటికైనా స్పంధించి రోడ్లను పునర్నిర్మాణం చేయించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. రోడ్లు భాగులేక నిత్యం ఎక్కడో ఒక చోట ప్రమాదం జరిగి ప్రాణహాని, గాయాల పాలవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, మహేందర్, మల్కయ్య, గీతామహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, నవంబర్ 17(నినాదం):** మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిధిలోని గంగారం సాయి బాబా కాలనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొత్త గడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు భోధిస్తున్నారా , సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపుకోసమే..

# ఉచిత చేపపిల్లల విడుదల






### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లోని పెద్ద చెరువు వద్ద జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఉచిత చేప పిల్లల విడుదల" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై సుమారు 1.27 లక్షల చేప పిల్లలను చెరువులోకి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగించే గంగపుత్రులు, ముదిరాజ్ ల ఆర్థిక ఉన్నతికి రూపొందించబడినదే చేప పిల్లల పంపిణీ కార్యక్రమమన్నారు. కుల వృత్తులు పునరుజ్జీవనం ద్వారానే జీవన మనుగడ సాధ్యమని నమ్మిన నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డీఎఫ్ఓ సుకీర్తి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కాపర్తి మోహన్ కృష్ణ, డైరెక్టర్లు రాము, సంతోషి, సత్యవతి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం బౌరంపేట్ అధ్యక్షులు మన్నె బాల్ రాజ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భాగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నె శేఖర్, ఉపాధ్యక్షులు దుగురి సత్యనారాయణ, సభ్యులు చింత మల్లేష్, బిక్షపతి, గడిల మల్లేష్, గడిల సత్యనారాయణ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యనభ్యసించడంలో ప్లే స్కూల్స్ పాత్ర అతిముఖ్యం






### యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 17 (నినాదం):** దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ పాత్ర అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులును ఎమ్మెల్యేలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కోల్తూరి మల్లేష్, ట్రప్స సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ



**వికారాబాద్, నవంబర్ 17(నినాదం):** వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం డైల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు, అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ ద్వారా సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విచారణ చేస్తున్నాం.. చర్యలు తీసుకుంటాం

### సీఐ నాగేష్



**వికారాబాద్, నవంబర్ 17(నినాదం):** జిల్లా పరిధిలోని తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండల ఠాణాలో జరిగిన ఘటనపై సి ఐ నాగేష్ సోమవారం స్పందించారు. మంబాపూర్ గ్రామానికి చెందిన భాధితుడు ఫిరోజ్ను విచారణ పేరుతో చితక భాదారని ఆరోపిస్తున్న విషయంపై తగిన విచారణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఫిరోజ్ తాండూర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకొనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## స్వాములకు నిత్యాన్నదానం అయ్యప్ప ఇచ్చిన వరం





### జేఎంసి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

**జవహర్ నగర్, నవంబర్ 17 (నినాదం):** అయ్యప్ప స్వాముల కొరకు జరిపే నిత్యాన్నదాన కార్యక్రమం ఆ అయ్యప్ప దేవుడు మాకు ఇచ్చిన గొప్ప వరమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో తలపెట్టిన నిత్యాన్నదానం కార్యక్రమం అయ్యప్ప స్వామి మాకు ఇచ్చిన గొప్ప వరమన్నారు. సోమవారం బాలాజీ నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు "సేవే పరమ ధర్మమని" ఆ ధర్మకార్య నిర్వహణ కోసం అయ్యప్ప స్వాములకే కాకుండా సాధారణ భక్తులకు కూడా సేవ చేయాలనే తలంపుతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ మహా అన్నదాన కార్యక్రమం వచ్చే నెల అనగా డిసెంబర్ 31వ తారీఖు వరకు జరిగే నిరంతర ప్రక్రియ అన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులకు శ్రద్ధతో ప్రేమతో అన్న ప్రసాదం అందించడం మాకు ఆ దేవుడు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నామని తెలిపారు . ఈ నిత్యాన్నదానం కార్యక్రమం ఏ ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగుతుందని దీనికి భక్తులు అయ్యప్ప స్వాములు సహకరించి పెద్ద సంఖ్యలో హాజరై అయ్యప్ప ప్రసాదాల స్వీకరించి ఆ స్వామి కరుణ కటాక్షాలు పొందాలని కోరుతున్నామన్నారు. జ్యోతి స్వరూపుడు అయ్యప్ప ఆనంద చిత్తుడని వన్ పులి వాహనుడని తెలిపారు. అనంతరం భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జమాల్పూర్ నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, కోశాధికారి చెన్నారెడ్డి, సుధాకర్ గౌడ్, శ్రీమన్నారాయణ గుప్త, కిరణ్, సంతోష్ గుప్తా, శ్రీనాథ్ గుప్తా, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, విజయ్, మాధవ్ తదితరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాధవనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా..

# గోపాల్ ముదిరాజ్ బాధ్యతల స్వీకరణ

### కాలనీ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తాం

### మధు యాష్కి గౌడ్



**మహేశ్వరం నవంబర్ 17( నినాదం):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోపాల్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా, ఆయన బృందంతో కలిసి టీపీసీసీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధు యాష్కి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధు యాష్కి గౌడ్, "కాలనీలో ఏ సమస్య ఉన్నా నిరభ్యంతరంగా నా దృష్టికి తీసుకురండి. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల అమలుకు నేను ఎల్లప్పుడూ సహకరిస్తాను. నూతనంగా ఎన్నికైన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలి," అని తెలిపారు. గోపాల్ ముదిరాజ్ ప్యానెల్ గెలుపు పై ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, జాయింట్ సెక్రటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ ఆల వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బద్రీనాథ్ గుప్తా, జగన్ యాదవ్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, నవంబర్ 17( నినాదం):** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద పాలిట వరం సీఎం ఆర్ ఎఫ్ అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పలువురు నిరుపేదలుగత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించగా స్పందించి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా చికిత్స నిమిత్తము రూపాయలు 60.000 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించారు. సీతారాంనగర్ కాలనీ కి చెందిన దయానందుకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, ప్రేమ్, సాజిత్, అరుణ్, గిరి, పాల్గొన్నారు.

## నిరుపేదల విద్యార్థులకు..

# ఆర్థికసాయం



**అల్వాల్, నవంబర్ 17( నినాదం):** కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి. బండి సంజయ్లను అనుసరిస్తూ మచ్చ బొల్లారం పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ స్కూల్లోని 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి మొత్తం పరీక్షా ఫీజు ను స్కూలు హెడ్మాస్టర్ కు రాష్ట్ర బీజేపీ నాయకురాలు కరుణశ్రీ చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్,ఉదయ్, ప్రకాష్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఉమ్రా యాత్రికుల దుర్మరణంపై డిప్యూటీ మేయర్ తీవ్ర దిగ్భ్రాంతి





**హైదరాబాద్, నవంబర్ 17 (నినాదం):** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ విద్యానగర్కు చెందిన 18 మంది ఉమ్రా యాత్రికులు దుర్మరణం చెందిన విషాద ఘటనపై గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ మేయర్ మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి ఆవేదనను అర్థం చేసుకొని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం బాధిత కుటుంబాల పక్షాన నిలిచి అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ"ఈ విషాద సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించింది. అలాగే సౌదీ అరేబియాలో ఉన్న అధికారులతో సమన్వయం చేసేందుకు ప్రత్యేక అధికార ప్రతినిధులను పంపింది. కేంద్రం, సౌదీ ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ మృతుల పార్థివ దేహాలను తొందరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు వేగవంతం చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. సౌదీ ప్రమాదంలో విద్యానగర్ వాసుల మరణం నగరాన్ని విషాదంలో ముంచేసిందని డిప్యూటీ మేయర్ పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**అల్వాల్, నవంబర్ 17 (నినాదం):** మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖరరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసిలక్ష్మణ్ఈ.ఈ, లౌక్య డిఈ, మరియు ఎస్ ఎన్ డి పి విభాగ ఆదికారులు మాధవి ఈ ఈ,సందీప్ డి ఈ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో చర్చించిన విషయాలు సపిల్ గూడ చెరువు నుండి సూర్య నగర్ కాలనీ వరకు ఉన్న బాక్స్ డ్రైను శిథిలావస్థ చేరుకున్నది. ఇది 25 ఏళ్ల పురాతన మైనది కావున ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే సర్వే చేసి కొత్త బాక్స్ ప్రతిపాదనలకు సిద్ధం చేయాల్సిందిగా ఎమ్మెల్యే అధికారుల కు ఆదేశించారు. బండ్ల చెరువు నుంచి వచ్చే ఓవర్ ఫ్లో ల వల్ల షిరిడి నగర్ ఎన్ ఎన్ డి సి కాలనీ లో పలు కాలనీలు ముంపు సమస్య ఎదుర్కొంటున్నాయి ఈ సమస్య పరిష్కారం కొరకు కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

# సర్దార్ పటేల్ చేసిన కృషితో

# అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉంది

**ఉక్కు మనిషికి ఘన నివాళి**

**మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలి**

**హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, కరీంనగర్లో లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండి సంజయ్ కుమార్, హెూం శాఖ సహాయ మంత్రి విచ్చేశారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందని తెలిపారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు, ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన అతిధులు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గౌరవ హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరైన అతిధులందరూ కలిసి ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణం నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో కోర్టు చౌరస్తా నుండి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, టవర్ సర్కిల్, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, బస్టాండ్ మీదుగా కళాభారతి వరకు రావడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా చిన్నమాయిల్ అంజి రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, మాల్క కొమురయ్య టీచర్స్ ఎమ్మెల్సీ, శ్రీమతి పమేలాసపతి పమేలా సత్పతి ఐఏఎస్, కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ ,కరీంనగర్ జిల్లా గౌస్ ఆలం ఐపిఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్, ప్రపోల్ దేశాయ్ ఐఏఎస్ మున్సిపల్ కమిషనర్, ఎం వెంకట్ రాంబాబు డిస్టిక్ట్ యూత్ ఆఫీసర్ మై భారత్ కరీంనగర్, బి రవీందర్ మై భారత్ ప్రోగ్రాం అధికారి, జి శ్రీనివాస్ జిల్లా పాదయాత్ర కన్వీనర్, మాడా వెంకటరెడ్డి, డి సంపత్ పాదయాత్ర మెంబర్స్, డాక్టర్ రామకృష్ణ ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్, గంగాధర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, శ్రీనివాస్ డివై ఎస్ఓ కరీంనగర్, వివిధ కళాశాలల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ఎన్సిసి అధికారులు, ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థులు దాదాపు 800 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

# ఈనెల 19న నిర్వహించే బీసీ సదస్సును విజయవంతం చేయాలి

**మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య..**

**గోడ పత్రికను ఆవిష్కరించిన నాయకులు**




**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం):** ఈనెల 19 బుధవారం ఇందిరా నగర్ లో గల దినేష్ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న బీసీల హక్కులు బీసీలకే దక్కాలి, బీసీ రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సును హుజురాబాద్ నియోజకవర్గం లోని రాజకీయ పార్టీల కతీతంగా, అన్ని వర్గాల బీసీ లందరూ హాజరై విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని విస్ దం జూనియర్ కళాశాల ఆవరణంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ తిరుపతయ్య,కేడీసీసీ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట సింగిల్ విండో సొసైటీ అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ సర్పంచ్ లు పొన్నగంటి మల్లయ్య, సురేంద్ర రాజు, కార్మిక సంఘ నాయకులు గుంటి సామ్రాజ్యం, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజులు మాట్లాడారు. మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును మహిళలు యువత, విద్యార్థులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, బీసీ రిజర్వేషన్ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ,42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవిలు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేశం హాజరు కానున్నారని వారు తెలిపారు. బీసీ వర్గాలకు చెందిన అన్ని కులాల్లోని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న, ఎప్పటికైనా అధికారంలోకి రాగల అన్ని పార్టీలను 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే విధంగా డిమాండ్ చేయాలన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభలలో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లకు, కోర్టులు అడ్డురాని విధంగా ,రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలలో ఏ,బి,సి,డి ,ఈ వర్గీకరణ విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో, అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యము ఉండాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, టి పి టి ఎల్ ఏ అధ్యక్షులు రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు

**రక్త దాన శిబిరం ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు**

**కరీంనగర్, నవంబర్17(నినాదం):** రాజ్యసభ మాజీ సభ్యుడు, మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్. సీనియర్ నాయకులు అమరావతి సలీం ఆధ్వర్యంలో కరీంనగర్లో ని తెలంగాణ చౌక్ లో సోమ వారం ఘనంగా జరిగినాయి. జన్మదిన వేడుకలలో బిఆర్ఎస్. జిల్లా అధ్యక్షులు జి.వి. రామక్రిష్ణరావు , నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్. సీనియర్ నాయకులు అమరా వతి సలీంలు, బిఆర్ఎస్. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేయడం జరిగినది. అనంతరం కెప్టెన్ జన్మదిన సందర్భంగా ఇక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రావు, హరిశంకర్, రవీందర్ సింగ్ లు మాట్లాడుతూ, తెరాస ఆవిర్భావం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కెసిఆర్. వెన్నంటే ఉన్న కెప్టెన్ లక్ష్మీకాంతరావు రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధి, జిల్లా అభివృద్ధిలో బిఆర్ఎస్. పార్టీ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని యువతరం నాయకులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి సలీంతో పాటు మాజీ కార్పొరేటర్ అశోక్ రావు,బిఆర్ఎస్. నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీలకు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** ఇటీవల రంగారెడ్డి జిల్లా, సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ నందు 14,16న ఎస్జిఎఫ్ఐ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో స్థానిక భగత్నగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనాడు. అండర్ 14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎమ్. సాయి చైతన్య 100 మీ. రన్నింగ్ విభాగంలో రెండవ స్థానం సాధించి వెండి పతకం సాధించాడు. త్వరలో మధ్యప్రదేశ్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని దాని వల్ల విద్యార్థులు అన్ని రంగాలలో చురుకుగా పాల్గొనగలరని క్రీడల వల్ల దేహదారుఢ్యం కలుగుతుందని అన్నారు. ఉత్తమ ప్రతిభ కరబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా

# వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం




**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం):** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వృద్ధుల కొరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 43 మంది వృద్ధులకు రక్తపోటు,షుగర్ పరీక్షలు నిర్వహించడంతోపాటు వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వైద్యాధికారి వృద్ధులకు పలు సూచనలు చేశారు శారీరక మరియు మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే కొద్దిపాటి వ్యాయామం చేయాలి అంటే నడక,ధ్యానం ఉదయం పూట ఎండలో ఉండడం వంటివి రోజువారి దినచర్యలో భాగంగా చేసుకుంటే కొన్ని అనారోగ్యాల బారిన పడే అవకాశం తగ్గుతుందని బిపి,షుగర్ మందులు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం నుంచి తప్పించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ చందన,డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ,ఏఎన్ఎంలు మంజుల, కవిత, రజిత,వాణి,రాధా తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఓరిసన్ విషయాల అవగాహన



**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ అంశాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని వాటిలో నైపుణ్యం పొందే విధంగా చేయూతనివ్వాలని తద్వారా మన సమాజంలో చాలా గొప్పగా ఉంటారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సృజనాత్మకంగా నిర్వహించినటువంటి ఒరిస్సన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అంశాలలో పట్టు సాధించే విధంగా సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచిస్తూ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక రకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం తో పాటు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా చక్కగా వర్ణించాలని పట్టు సాధింపచేయాలని సూచించారు. ప్రధానంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగాలలో శిక్షణ ఇప్పించాలని మరియు వనరులను కల్పించి ఎప్పటికప్పుడు పరిశీలించి సమన్వయంతో వారి పిల్లలని ఉత్తమంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా భాగంగా పాఠశాలలో చాలా చక్కగా ఆలయాల ప్రాముఖ్యత, న్యూట్రిషన్ విశిష్టత, సాంస్కృతిక వైభవం, ఆరోగ్యకరమైన అనారోగ్యమైన ఆహారం, మొబైల్ అవేర్నెస్, అల్ఫోర్స్ కైండ్నెస్ వాల్ అల్ఫోర్స్ ట్రైన్, జంక్ ఫుడ్ నష్టాలు, హెల్తీ ఫుడ్ ప్రభావాలు తదితర అంశాల పట్ల చాలా చక్కటి అవగాహన కల్పించామని వారు చెప్పారు. వివిధ రకాల వస్తువులతో క్యాంపస్ ను చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహలు వద్దు..

**నేత్ర దాత వజ్ర కృష్ణమూర్తి సంస్మరణ సభలో వక్తలు**



**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం):** జమ్మికుంట పట్టణం లోని దుర్గా కాలనీ నివాసి వజ్ర కృష్ణమూర్తి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంస్కరణ సభ నిర్వహించి అతనికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చందనాల ఉపేందర్, చిదురాల శ్రీనివాస్ తోపాటు వజ్ర కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరిసాగుపై ఫీల్డ్ మేళా

**జమ్మికుంట నవంబర్ 17 (నినాదం):** జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమ్ జీ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ లో భాగంగా ... ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి పంట పై ఫీల్డ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్,ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ గారు, బి ఆర్ సి ఇంచార్జ్ మురళీధర్ పాల్గొని ప్రాజెక్ట్ అవశ్యకత, వివిధ పంటలలో పాటించాల్సిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గూర్చి వివరిస్తూ, ఇదివరకు ప్రకృతి వ్యవసాయం చేసిన రైతుల అనుభవాలను మిగతా రైతులకు తెలియ చేయడం జరిగింది. అదేవిధంగా వడిజే రాజేశ్వర్ రావు ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో సాగు చేసిన వరి క్షేత్రంను సందర్శించడం జరిగింది. సుమారుగా 60 మంది రైతులు ఇందులో భాగంగా ఫీల్డ్ కోఆర్డినేటర్స్ ఎడ్ల రమేష్, అభిషేక్, శ్రీనివాస్, ఉదయ్, రమాదేవి, రాము, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార వితరణ

**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో కాల్వ రవి యాదవ్, సుమలత పెళ్లి రోజు సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్, ఎంజేఫ్ సౌజన్యంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అల్పాహార వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ కాల్వ రవి యాదవ్, లయన్ చింతల కిషన్ పటేల్,పిజెడ్స్,లయన్ బట్టు రాజేందర్,లయన్ కామిరెడ్డి నరసింహారెడ్డి,లయన్ మసినేని చక్రధర్, లయన్ ఆసిరి సుమన్, లయన్ బద్దం మల్లారెడ్డి, లయన్ పాత కిరణ్ కుమార్, లయన్ జిల్లా కృష్ణ, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులు భరించలేక ఏడు నెలల గర్భిణీ స్త్రీ ఆత్మహత్య



**జమ్మికుంట, నవంబర్ 17 (నినాదం):** పెళ్లయిన ఏడాదిలోనే అత్తారింటి వేధింపులు భరించలేక నిండు గర్భవతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన కుమార్, ఉమా దంపతుల రెండవ కుమార్తె మౌనిక(24).తండ్రి 2012 లో మరణించగా తల్లి ఉమా ఇద్దరి ఆడపిల్లల భారం మోసి పెద్ద కుమార్తెను కమలాపూర్ ,చిన్న కుమార్తె మౌనిక ను భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన ప్రశాంత్ తో 2024 డిసెంబర్ లో వివాహం చేసింది. సంవత్సరం గడవకముందే నిండు గర్భిణిగా ఉన్న మౌనిక అత్త ,మామ ,భర్త తరచు ఫోన్ చేస్తూ అదనపు కట్నం కోసం వేధించడంతో తండ్రి లేని మౌనిక ఆ వేదన తట్టుకోలేక తల్లి ఉమాకు చెప్పుకోలేక మానసికమైన ఒత్తిడికి గురై వేధింపులు తీవ్రతరం కావడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి తెలిపింది. సంఘటనా స్థలానికి హుజురాబాద్ ఏసీ పి మాధవి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్, నవంబర్ 17(నినాదం):** కట్టరాంపూర్‌లోని కార్తికేయ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించు కుంటూ ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎంక్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్య,నెల్లి నరేష్,దన్న సింగ్,బత్తిని చంద్రయ్య,గంగుల దిలీప్,విఠల్ రెడ్డి,సూర్య నారాయణ,సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా ఉదయ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**వెల్గటూర్, నవంబర్ 17 (నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండల నూతన ఎస్సైగా ఉదయ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నిన్నటి వరకు ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వర్తించిన ఉమాసాగర్ స్థానంలో ధర్మపురి నుండి ఉదయ్ కుమార్ బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన ఉమా సాగర్ జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. నూతన ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా చూస్తానని,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## శిరీష జ్యువెలరీ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్





### గోల్డ్ షాప్ లకు నిలయంగా మారిన రామ విలాస్ బజార్

**డోర్నకల్/మరిపెడ నవంబర్ 17(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్ లో ప్రోప్రేటర్ మాలి అన్నమ్మ ప్రతాప్ సింగ్ దంపతుల శిరీష జ్యువెలరీ షాప్ ను డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యానాయక్,గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రారంభించారు. మరిపెడ మున్సిపాలిటీ వ్యాపార రంగంలో దూసుకుపోతుందని వారు అన్నారు. మరిపెడ మండలంలోని రామ విలాస్ బజార్ గోల్డ్ షాపులకు నిలయంగా మారిందని ఇక్కడి ప్రజానికం అంటున్నారన్నారు.కస్టమర్లకు నమ్మకం కలిగే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పుడే ఆర్థికంగా ఎదగగలుగుతామన్నారు.గోల్డ్ షాప్ ప్రారంభంకు విచ్చేసిన అతిధులకు ఘనంగా సత్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ వెంకన్న, జరుపుల కాలు నాయక్, పాంగోత్ వేంకన్నా,జాటోత్ బాలా జీ, పేపర్ శ్రీను,కేలోత్ వస్రం,బాలాజీ, కుటుంబ సభ్యులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆశయాలకు చిరునామాగా ఇందిరమ్మ ఇండ్లు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నల్లబెల్లి, నవంబర్ 17 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకం కింద లబ్ధిదారి సట్ల ఐలమ్మకు నూతనగృహం నిర్మాణం పూర్తయింది. మండల కేంద్రంలో మొదటిసారిగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పేద కుటుంబాన్ని గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.లబ్ధిదారి ఐలమ్మ మాట్లాడుతూ, మా తలపై ఓ గూడు కోసం ఏళ్ల తరబడి ఎదురుచూశాం. అడగకుండానే ఇల్లు ఇచ్చిన ప్రభుత్వం మాకు వరంలాంటింది. మాధవరెడ్డి మాదిరి పేదల వెంట నిలబడుతున్నందుకు మా కుటుంబం జీవితాంతం కృతజ్ఞతలు చెబుతుంది అని భావోద్వేగానికి లోనయ్యారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం,ప్రతి పేదకు సురక్షితమైన సొంతి ల్లు. దశాబ్దం కంటే ఎక్కువ కాలంగా నెరవేరని పేదల కలను ఈ ప్రభుత్వం నిజం చేస్తోంది. నియో జకవర్గం లో మొత్తం 3,750 ఇండ్లు మంజూరు చేసి, ప్రస్తుతం వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి తెలిపారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను మెరుగు పర్చడమే లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల సంరక్షణ అందరి బాధ్యత

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 17 (నినాదం) :** ఆడబిడ్డల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో "సేవ్ ద చైల్డ్" జిల్లాస్థాయి కార్యచరణ ప్రణాళిక పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న ఆడపిల్లల అక్రమ దత్తత, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య దశలోనే గర్భం దాల్చడం వంటి సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఆడబిడ్డను సంరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇందుకు గాను గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి) లో పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్, గ్రామ పాలన అధికారులను చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామపంచాయతీ లో విసిపిసి సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని , మారుమూల గిరిజన ప్రాంతాలలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా పకడ్బందీ తీసుకోవాలని, ఎవరైనా ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే వెంటనే సమాచారం తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సమాచారం వచ్చే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గ్రామ విసిపిసి లాగానే మండలానికి ఒక కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని, ముఖ్యంగా సంఘటనలు ఎక్కువగా జరుగుతున్న పెద్దవూర, తిరుమలగిరి సాగర్, దామరచర్ల, పీఏ పల్లి వంటి మండలాలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, బాలికల తోపాటు, బాలుర పాఠశాలలో ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీలో బాల్య వివాహాలు, ఆడపిల్లల అక్రమదత్తత, బాల్య వివాహాలపై "దోస్తు" బాక్సులు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామాలలో పై సంఘటనలను తగ్గించడంలో సిడిపిఓలు ,సూపర్వైజర్లు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఆర్ సి ఓ లు పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఫోక్సో, డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఆడపిల్లల అక్రమ దత్తత, బాల్యవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం, తదిత అంశాలపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రత్యేకించి ఆడబిడ్డ సంరక్షణపై అవగాహన కల్పించాలని, ఇందుకు సంఘటనలు జరిగే ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, బాలికల హాస్టళ్లు, పాఠశాలలతో పాటు, బాలుర హాస్టల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, జిల్లాకు సంబంధించిన ముఖ్యుల ద్వారా "ఆడపిల్ల ఇంటికి బలం" అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తే బాగుంటుందని సూచించారు.జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు కృష్ణ, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, నల్లగొండ, దేవరకొండ ఆర్డీఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, చారుమతి ఎన్జీవో అధ్యక్షులు నాగసేనారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డీఈవో బిక్షపతి,, సంక్షేమ శాఖల అధికారులు, ఆర్ సి ఓ లు, తదితరులు హాజరయ్యారు.

## పత్తి కొనుగోళ్ల పై కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 17( నినాదం) :** జిల్లా లో పత్తి కొనుగోళ్ల పై కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లాలోని పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశమై పత్తి కొనుగోళ్ల పై సమీక్షించారు. పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సోమవారం నుండి తలపెట్టిన సమ్మెను జిన్నింగ్ మిల్లుల యజమానులు విరమించుకోవాలని కలెక్టర్ కోరారు.జిన్నింగ్ మిల్లుల యజమానుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియజేయడమే కాకుండా, అప్పటికప్పుడే రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ సెక్రటరీ సురేంద్రమోహన్ తో ఫోన్ ద్వారా మాట్లాడి జిన్నింగ్ మిల్లుల యజమానుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.జిల్లాలోని 23 జిన్నింగ్ మిల్లులకు గాను ఇప్పటి వరకు 19 మిల్లులను ప్రారంభించడం జరిగిందని, తక్కిన 4 జిన్నింగ్ మిల్లులను కూడా సాధ్యమైనంత త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, అందువల్ల జిన్నింగ్ మిల్లులు యజమానులు పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి సమ్మెకు వెళ్లకుండా మిల్లులు నిర్వహించాలని కోరారు . రాష్ట్ర అసోసియేషన్ తో మాట్లాడిన అనంతరం తగు నిర్ణయం తీసుకుంటామని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. ప్రస్తుతం పత్తి రైతులు కేవలం 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే అమ్ముకునేందుకు వెసులుబాటు ఉందని, ప్రభుత్వం దానిని ఇప్పుడు 12 క్వింటాళ్ల వరకు అమ్ముకునేందుకు సడలించడం జరిగిందని, అయితే పత్తి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ అధికారి ద్వారా ధ్రువపత్రాన్ని తీసుకువచ్చి పత్తిని అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వం ఏ ఈ ఓల సాఫ్ట్వేర్ లో 12 క్వింటాల వరకు పత్తిని అమ్మేందుకు అవకాశం కల్పించిన విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని కోరారు.రైతులు నాణ్యమైన పత్తిని జిన్నింగ్ మిల్లులకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు పార్లమెంట్‌లో ఆమోదించాలని బీసీ సంఘాల డిమాండ్

### బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య



**మల్హర్, నవంబర్ 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య బీసీ బిల్లు 42 శాతం రిజర్వేషన్ కు అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగ. విద్య. రిజర్వేషన్ కు అసెంబ్లీలో ఆమోదించాయి హైకోర్టు సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదు. బీసి జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీ సంఘాలు గత నెల అక్టోబర్ 18 మంగళవారం రోజున బిసి బందుకు సంపూర్ణంగా ఎస్సీ ఎస్టి బిసి సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి అన్నిరాజకీయ పార్టీలు ప్రకటించాయి. ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి ఢిల్లీకి వెళ్లి కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటు సమావేశంలో బిల్లు ఆమోదించాలి మేం ఎంతో మాకు అంత వాటా కావాలి. అన్నిరాజ కీయ పార్టీలు పార్టీలకతీతంగా బిల్లుకు మద్దతు ప్రకటించాలి లేకుం టే బిసి ద్రోహులుగా మిగులుతారు బీసీల ఐక్యత వర్ధిల్లాలి నినాదం చేశారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధికార ప్రతినిధిగా జంగిడి శ్రీనివాస్



**మహాముత్తారం, నవంబర్ 17(నినాదం):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధికార ప్రతినిధిగా జంగిడి శ్రీనివాస్ ను నియమించినట్లు మండల అధ్యక్షుడు రామగిరి రాజు, గౌరవ అధ్యక్షులు లింగమళ్ళ సదవలి రావ్ తెలిపారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడి పల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకురి మధు ఆదేశానుసారం మహాముత్తారం మండలం స్తంభంపల్లి పీపీ గ్రామానికి చెందిన జంగిడి శ్రీనివాస్ ను నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగమళ్ళ శంకర్, కార్యదర్శి రెవెల్లి లక్ష్మన్, రామిళ్ళ సురేష్, జనరల్ సెక్రటరీ వేల్పుల రావణ్ కార్యవర్గ సభ్యులు పంగ సురేందర్ నాయకులు పీక కిరణ్, అజ్మీర పులసింగ్, కందుగుల రాజన్న పాల్గొన్నారు.

## పంతులుపల్లిలో వయోవృద్ధుల దినోత్సవం



**నల్లబెల్లి, నవంబర్ 17 (నినాదం):** వరంగల్ జిల్లా నలబెల్లి మండలంలో నాగరాజుపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు ఘన సన్మానం నిర్వహించారు. స్థానిక అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మతో పాటు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్కలను ప్రత్యేకంగా సత్కరించారు. వృద్ధులను చేరదీసి ఆదుకోవడం దైవారాధనతో సమానం అని, వారి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు నిత్యం శ్రద్ధ చూపాలన్నారు. వృద్ధుల ఆర్థిక,సామాజిక భద్రత కోసం కుటుంబం, సమాజం బాధ్యత వహించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి తన స్వంత ఖర్చుతో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం వి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, నాగరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఎంపీ పీఎస్ పంతులుపల్లి ఏపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమల్ల రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్దన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రైతుల కష్టనష్టాలను ఆదుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

### రైతే రాజు అనే మాట కాలం చెల్లింది అని ఆవేదన
### తెలంగాణ రైతు పోరాట వేదిక, (టిఆర్‌పివి) రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్



**మల్హర్, నవంబర్ 17 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర తాడిచెర్ల లో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు పోరాట వేదిక (టి ఆర్ పి వి) రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ మాట్లాడుతూ రైతే రాజు అనే మాట కాలం చెల్లింది అరుకాలం కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు వద్దు పత్తి కొనాలంటూ బతిమిలాడే పరిస్థితి తలెత్తుతుంది. ఒకవైపు ప్రకృతి సహకరించ పోవడం మరోవైపు అధికారులు మిల్లర్ల సమన్వయం లోపం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు తేమ తదితర కారణాలతో తిరస్కరించడం జరుగుతున్నది. వరి పత్తి పంటలను పండించే రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా పత్తి కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త నిబంధనలు రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సాగు చేసిన కాలము నుండి వర్షాలు వరదలు కారణంగా తెగుళ్లు కాయ నల్లవారడం పత్తి ఆరిపోవడం లాంటి సమస్యలతో సతమతమవుతున్నారు పంటను కాపాడడానికి సర్వం ధార పోశారు పెట్టుబడులు పెరిగాయి యూరియా ధర పెరిగిన వెనకాడ లేదు దిగుబడులు వచ్చేసరికి సరికొత్త సమస్యలు పత్తి రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి కష్టపడి పత్తి తీసి మార్కెట్ కి తీసుకెళితే సవా లక్ష సమస్యలు ఎదురవుతున్నాయి తేమశాతం కారణంగా మద్దతు ధర పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారు అధిక వర్షాల వల్ల పత్తి నాణ్యత తగ్గి తేమ ఎక్కువగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు అదే సమయంలో వ్యాపారులు పత్తిని అమ్మడానికి బదులుగా రైతులు స్థానిక వ్యాపారుల నుండి అప్పులు తీసుకోవలసి వస్తుంది వారు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు పత్తి కొనుగోలులో రైతులు అనేక సవాళ్లను ఎదుర్కొనవలసి వస్తుంది అధిక వర్షాల వల్ల దిగుబడి తగ్గడం కూలీల కొరత నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వ నిబంధనలు సరైన మద్దతు ధర లభించకపోవడం వంటి ప్రధాన సమస్యలు ప్రస్తుతం రైతులు కనీస మద్దతు ధర లభించక తమ పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు దుక్కి దున్నడం మొదలు పంట కోత వరకు మోకనైజేషన్ ఆధారపడక తప్పడం లేదు ట్రాక్టర్లు యంత్రాల కిరాయిలు కూడా పెరిగి తడిసి మోపెడౌతున్నాయి ఇంధన ధరలు ఇప్పుడు రైతులకు అదనపు భారంగా మారుతున్నాయి దీనితో రైతులు పాత పద్ధతిలో సాగు చేయలేక కొత్త పద్ధతిలో ధరలు భరించలేక పండించిన పంటకు కనీస ధర రాక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సన్నకారు రైతుల పరిస్థితి చాలా దారుణంగా మారింది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకోవాలని రమేష్ కోరారు.

## డిప్యూటీ రవాణా కమిషనర్ వాణి ప్రత్యేక పూజలు



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 17 (నినాదం) :** తెలంగాణ డిప్యూటీ రవాణా కమిషనర్ డాక్టర్ వాణి సోమవారం పిల్లలమర్రి శివాలయాలలో కార్తిక సోమవారాన్ని పురస్కరించుకొని త్రికుటాలయంలో నందికి పంచామృతాలతో అభిషేకం చేశారు అంతకుముందు నామేశ్వర ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చారిత్రక సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు .అనంతరం ఆమెను దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకట కృష్ణారెడ్డి సన్మానించారు. డీటీవో జయప్రకాష్ రెడ్డి లావణ్య ఎం.వి ఐలు కొండయ్య ఆదిత్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి
### -ఎమ్మెల్యే, నేనావత్ బాలునాయక్



**చింతపల్లి, నవంబర్ 17(నినాదం)** మత్స్యకారుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు, చిన్న చెరువులతో పాటు మండలంలోని గడియ గౌరారం చెరువులలో 1,80,000 వేల చేప పిల్లలను 100% సబ్సిడీతో సోమవారం ఆయన చెరువులో వదిలివేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కనుకు వెంకటనారాయణ, డైరెక్టర్లు వెలుగు రవి, శ్రీను, లక్ష్మి, వీరయ్య, ఎఫ్డిఓ మారయ్య, ఎమ్మార్వో, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకులు నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, సిరాజ్ ఖాన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్, యాది గౌడ్, గోవర్ధన్, నర్సిరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, కాసరపు శ్రీనివాస్, ముచ్చర్ల యాదగిరి, మాస భాస్కర్, ఎలిమినేటి నరసింహ, మహమ్మద్ జహంగీర్, రవి నాయక్, హరి నాయక్, జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, సలీం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మొక్తాల శేఖర్ ముదిరాజ్, సొసైటీ కార్యదర్శి మేకల నరసింహ, ఉపాధ్యక్షులు కొప్పెర సైదులు, సంఘం నాయకులు కాటమోని శ్రీశైలం, మేకల దేవేందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి : ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 17 ( నినాదం) :** ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కే.నరసింహ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడుతూ ఫిర్యాదారుల సమస్యలను పరిష్కరించడంలో సిబ్బంది అలసత్వం వహించరాదని ప్రతి కేసును పారదర్శకంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఫిర్యాదు దారులతో మాట్లాడి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా ఆదేశించారు. ప్రజాభద్రతలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఐకెపి కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 17 (నినాదం) :** సూర్యాపేట మండలం గాంధీనగర్ , ఎల్కారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం వచ్చిన ధాన్యం కాంట విషయంలో జాప్యం చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గాంధీనగర్, యార్కా రం ఐకెపి కేంద్రాలకు సంబంధించి 62 లారీల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని అన్నారు. రైతుల ఖాతాలో 48 గంటలలో ధాన్యం నగదు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము ,తహసిల్దార్ కృష్ణయ్య, ఏ ఓ సందీప్, ఏ ఈ ఓ లు ఏపీఎం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రామీణ డాక్ సేవక్ ఉపాధ్యక్షుడిగా ఆరేకంటి యాదయ్య



**చింతపల్లి, నవంబర్ 17(నినాదం):** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ తెలంగాణ సర్కిల్ యూనియన్ ఐదవ ద్వైవార్షిక రాష్ట్ర మహాసభలను ఇటీవల సూర్యాపేట పట్టణంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్కిల్ కార్యవర్గం అధ్యక్షులుగా కామ్రేడ్ ,వి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ బండి జయరాజు, ఉపాధ్యక్షులుగా కామ్రేడ్ ఆరెకంటి యాదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికలకు సహకరించిన కామ్రేడ్ వి దామోదర్ రెడ్డి , రాష్ట్ర సంఘం జిడిఎస్ నాయకులకు, ఈ సందర్భంగా ఆరెకంటి యాదయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పాలాయి



**ఖానాపురం నవంబర్ 17 ( నినాదం ) :** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర పొదుపు,మార్కెటింగ్ సర్వర సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం మండల పరస్పర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ,మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరి బాబు ,శ్రీ వెంకటేశ్వర పరస్పర సంఘం అధ్యక్షులు బిక్కి మురళి, ఉపాధ్యక్షులు ఖాదర్ పాషా, కమిటీ ఇంచార్జి సభ్యులు పొడుపు గంటి మధు, పల్స రమేష్ , షేక్ సర్దార్ , బండి ప్రభాకర్ , కడ్ల మధు ,కోడి శ్రీశైలం ,కోడి శ్రీను ,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరిటాల రామారావు, షేక్ యాకుబ్ పాషా, పులిగిల్ల నాగరాజు, నారగోని సమ్మయ్య, పల్సా ప్రశాంత్ ,ఆకారపు శ్రీను, లాల్ పాషా, ఉపేందర్, గిరగాని నర్సయ్య , పసునూరి వెంకటేశ్వర్లు ,సింగు శ్రీనివాస్, బొల్లం హరీష్ , మామూనూరి శ్రీశైలం,ఓర్సు యాకాంతం, బత్తిని కృష్ణ , బత్తిని శ్రీనివాస్ , పసునూరి సోమయ్య , భూతం ఎల్లయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పత్తికి మద్దతు ఇచ్చి కొనుగోలు కేంద్రాలను పెంచాలి

### మాజీ శాసనసభ్యులు రంగారెడ్డి



**మిర్యాలగూడ నవంబర్ 17 (నినాదం)** రైతు సంఘం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి సోమవారం దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో పత్తి పంటలను పరిశీలించి పత్తి రైతులతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి పంట తర్వాత పత్తిని ఎక్కువ సాగు చేస్తున్నారు. పెట్టుబడి కూడా ఎకరానికి 40 నుంచి 50 వేల వరకు ఖర్చు చేస్తూ పంటకు సాగు చేయడం జరుగుతుంది. కానీ విత్తన వేసినప్పటినుంచి రైతులకు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. విత్తనాలు దొరకగా యూరియా అందుబాటులో ఉండక నకిలీ పురుగు మందులతోటి ప్రకృతి వైపరీత్యాలతోటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలను పండించిన తర్వాత పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కెళ్తే కాపాస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన తో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రైతుకు గిట్టుబాటు ధర చెల్లించాలని, సీసీఐ కొనుగోలు కేంద్రాలు పెంచాలని ఎంతో కష్టపడి పంట అమ్మిన తర్వాత సిసిఐ వాళ్ళు పంటకు ధర చేసే డబ్బులు ఇస్తే బ్యాంకు వాళ్లు అప్పుందని ఆ డబ్బులు కట్ చేసుకుంటున్నారని, పై సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో ఆందోళన లు చెపుడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, సిపిఎం మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ ,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి లావుడియా ఎర్రా నాయక్, దయానంద్ సుభాని విజయ్ వెంకటయ్య ప్రసాద్ లక్ష్మయ్య హచ్చు తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**చింతపల్లి, నవంబర్ 17 ( నినాదం) :** టి బి. రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు. జిల్లా క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ సహకారంతో జిల్లావ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి టి బి.పరీక్షలు నిర్వహించడంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పోలీస్ సిబ్బందికి స్థానిక వైద్యాధికారి శ్రీదేవి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే తన సేవలు సమాజానికి అందించగలడని అన్నారు. నాంపల్లి ఎస్సై లింగారెడ్డి , శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 17(నినాదం): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగన్న మరణం చాలా బాధాకరం : ఉప్పు రాజన్న



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 17 (నినాదం): ఎన్టీఆర్ వీరాభిమాని,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కళ్యాణపు ఆగయ్య ఈరోజు ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందారు.ఆగయ్య పార్థివ దేహానికి ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయవాది ఉప్పు రాజన్న ఏ.జి.పి ఆధ్వర్యంలో పుష్ప మాల వేసి,ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉప్పు రాజన్న మాట్లాడుతూ,అన్న ఎన్టీఆర్ వీరాభిమాని,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శ్రీ కళ్యాణపు ఆగన్న ఆకస్మిక మరణం చాలా బాధాకరమని, ఎంతో గుర్తు చేశారు.క్రమశిక్షణతో పట్టుదలతో అంకితభావంతో ఆనాడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఆదరణ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.ప్రతి కార్యకర్తను ఏకతాటిపై నడిపిస్తూ ఆ మహానుభావుడు పెట్టిన పార్టీని అధికారంలో తీసుకురావడానికి తన వంతు కృషి చేశారన్నారు. అంతేకాకుండా కళ్యాణపు ఆగయ్య స్ఫూర్తితో సమాజ సేవలో కూడా ముందుండి ఎంతోమంది పేద ప్రజలకు తన సహాయ సహకారాలు అందించారన్నారు.ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఆగన్న పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని,ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట అన్న అభిమానులు మరియు మిత్రులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై సి.ఐ.టి.యూ,నేతల ఆగ్రహం

### కార్మిక వ్యతిరేక విధానాలను సహించబోమని స్పష్టం




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 (నినాదం): కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని, సి.ఐ.టి.యూ,జిల్లా కార్యదర్శి ఎరవెళ్ళి ముత్యంరావు మండిపడ్డారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని,ఇందులో 18 తీర్మాణాలను ఆమోదించుకున్నట్లు తెలిపారు.ఎన్నికలకు ముందు కార్మికులకు వేతనాల పెంపు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంటు, హమాలీ,అంగన్వాడి,ఆశా వర్కర్ల,రైస్ మిల్లు,పనిగంటల తగ్గింపు తదితర సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చిందని,కానీ రెండేళ్ళయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్తకొత్త సమస్యలను తెరమీదకు తెస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్,బి.జె.పి,కార్మిక వ్యతిరేక పార్టీలని,మతోన్మాధ రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతామని ముత్యంరావు విమర్శించారు.జిల్లాలో రెండులక్షల మంది కార్మికులు పనిచేస్తున్నా ఇక్కడ డిప్యూటీ లేబర్ కమీషనరు కార్యాలయం లేకపోవడం ఇబ్బందిగా ఉందన్నారు. రామగుండంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

### బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి







నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 17. (నినాదం): ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి వివేకానంద చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మినీ స్టేడియం లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ దేశ ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యం నాటికి విచ్చినంగా ఉన్న భారత దేశ సుమారు 560 పైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత సర్దార్ పటేల్‌దన్నారు. గత పాలకులు ఎందరో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను బయటికి రాకుండా కప్పిపుచ్చారన్నారు. నిజాం రజాకర్ల అరాచక పాలన నుండి విముక్తి కలిగించారన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన వల్లభాయ్ పటేల్ చరిత్రను నేటి సమాజం ఎప్పటికి గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, చిన్నారెడ్డి, విలాస్, రత్నా కళ్యాణి, తో పాటు జిల్లా బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ , సుంకరి సాయి బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 17 (నినాదం): జిల్లా కేంద్రంలో గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కు చెందిన రామ్ రెడ్డి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని భగవద్గీత శ్లోకాల కంఠస్థం, హిందూ ధర్మం, సనాతన విలువలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబూర్ల లక్ష్మీ నారాయణ బిఎంఎస్ సీనియర్ నాయకులు,పెద్దపల్లిఅల్లెంకి వైకుంఠం,ధర్మ ప్రచార సమితి, సుల్తానాబాద్‌గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్‌అల్లెంకి శ్రీనివాస్,రజిని దేవి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలలో విజేతలుగా నిలిచిన 1వ స్థానం: కే.సోహమ్య గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్,2వ స్థానం:జీ.శ్రీనిక గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్,3వ స్థానం: యష్విత ఇండియన్ మిషన్ హైస్కూల్,సీనియర్స్,1వ స్థానం: డీ. సహస్ర ఇండియన్ మిషన్ హైస్కూల్,2వ స్థానం: కే. కార్తీక్ గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్,3వ స్థానం: వీ. సహస్ర శ్రీవాణి విద్యానికేతన్ హై స్కూల్ లకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకర్తలు, నిర్వాహకులు కుంబా అశోక్ కుమార్, మోగిని చంద్ర శేఖర్ రావు, పిట్టల స్వరూపరాణి, బూర్ల అంజలి, సబ్బు సతీష్.కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, తెలుగు టీచర్ సృజన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పోటీలను అభినందించారు.

## గొర్రెకాపరులకు ఇచ్చిన హామీ నెరవేర్చని ప్రభుత్వం

### యూనిట్ ధరను రూ.2.5లక్షలకు పెంచాలి

### విద్యుదాఘాతంతో మరణిస్తే రూ.25లక్షలివ్వాలి



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం): గొర్రెకాపరుల సమస్యలు పరిష్కారం, విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి నిరసనగా పెద్దపల్లి కలెక్టర్ వద్ద గొర్రెకాపరుల సంక్షేమ సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు.సోమవారం గొర్రెకాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములుయాదవ్ అధ్యక్షతన చేపట్టిన ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ మాట్లాడుతూ, యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీ ఇచ్చిందని,కానీ రెండేళ్ళు గడుస్తున్నా ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. గొర్రెల స్కీం యూనిట్ ధరను రూ.2 లక్షల 50వేల పెంచుతామని ఇచ్చిన మాటను నెరవేర్చలేదని ఆరోపించారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో గొర్రెలు, గొర్రెకాపరులు ప్రాణాలు కోల్పోతున్నారని,విద్యుత్‌ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్‌శాఖపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెలకాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలని,అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ విద్యుత ట్రాన్సుఫార్మరును వెంటనే తొలగించాలనే కోరారు.ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపురులు,యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ధర్నాలో రాష్ట్ర నాయకులు గంట రాములుయాదవ్,రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజు,జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లానాయకులు దారం రాజుయాదవ్, బత్తుల లింగంయాదవ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యం వీడాలి

### బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 17 (నినాదం) పెద్దపల్లి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యం వీడి తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించాలని బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా భారతీయజనతా పార్టీ ప్రధానకార్యదర్శి పల్లె సదానందం అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పల్లె సదా నందం మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం యాసంగి బోనస్ బకాయిలు చెల్లించ కపోవడంతో పాటు,ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు మార్కెట్‌లోకి తీసుకొచ్చిన కొను గోళ్లు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై,రాష్ట్ర ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు కపస్ మొబైల్ యాప్ ఖచ్చితంగా వినియోగించాలన్న నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పించి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు రైతులను దగా చేస్తుందని మండిపడ్డారు. మరోవైపు జన్నింగ్ మిల్లుల పైన కూడా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన రైతుల విక్రయాలకు ఆటంకం ఏర్పడిందన్నారు.

## పిల్లల దంత సంరక్షణ టిడిఎస్ఏ లక్ష్యం

### టిడిఎస్ఏ చైర్మన్ బాలసాని మణిదీప్ గౌడ్

### ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు



సుల్తానాబాద్, నవంబర్ 17(నినాదం): విద్యార్థుల దంత సంరక్షణనే టీడీఎస్ఏ లక్ష్యం అని తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసాని మణిదీప్ గౌడ్ స్పష్టం చేశారు. పిల్లల దంత సంరక్షణలో భాగంగా తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తం గా ప్రభుత్వ పాఠశాలల్లో "ఓరల్ హెల్త్ ఫర్ ఎవరీ చైల్డ్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. నవంబర్ 14న జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, మొదటి ప్రాజెక్టును ఆస్పారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ బాలాజీ ఎస్ బి డి సి కాలేజ్ అధ్యక్షురాలు పత్తికొండ వినూత్న రెడ్డి చేపట్టి, సుమారు 30 మంది విద్యార్థులకు టూత్ పేస్ట్, టూత్‌బ్రష్‌లు అందజేసి, దంత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రెండో ప్రాజెక్టుగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కుంట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో గుండె అఖిల సుమారు 50 మంది విద్యార్థులకు టూత్‌పేస్ట్ మరియు బ్రష్‌లు పంపిణీ చేసి, నోటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మూడో ప్రాజెక్ట్‌గా నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలంలోని పిఆర్పి క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో మల్క రిషిత 65 మంది విద్యార్థులకు టూత్‌పేస్ట్, టూత్‌బ్రష్‌లు అందజేసి దంత సంరక్షణ పై అవగాహన పెంచారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఈ ప్రాజెక్టును విస్తరించి పిల్లలలో దంత ఆరోగ్యంపై సుస్పష్టమైన అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని చైర్మన్ బాలుసాని మణిదీప్ తెలిపారు.

### ఆపదలో నేనున్నానని ముందుండే

## మహెూన్నతవ్యక్తి చిలుక సతీష్



సుల్తానాబాద్, నవంబర్ 17(నినాదం): ఆపదలో నేనున్నా అని అభయమిచ్చే మహెూన్న తమైన వ్యక్తి చిలుక సతీష్ అని సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అనిల్ గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానా బాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నాయకులు చిలుక సతీష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రభుత్వ దవా ఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు .అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం తత్వం చిలుక సతీష్ దని, సుల్తానాబాద్ మండలంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటే మానవతా వాది అని ఇట్లాంటి ఉన్నత లక్షణాలు కలిగిన సతీష్ కి కాంగ్రెస్ పార్టీ,విజ్ఞన్న రానున్న కాలంలో తగిన గుర్తింపు ఇవ్వాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని, మరింత సేవ చేసే ధైర్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్రె అజయ్, కోదాటి కిరణ్, తొగర్రాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం అనిల్ గౌడ్, చిలుక మల్లేష్, చిలుక శ్రీనివాస్, వినయ్, కళ్లెపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 17.(నినాదం):సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు.

### నషా ముక్త్ భారత్ అభియాన్

# వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

### నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన చేసిన కలెక్టర్



పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-17(నినాదం): పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభి అని వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని,జిల్లా కలెక్టర్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ,హర్ష మాట్లాడుతూ,మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను,మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత,హౌసింగ్ పీడి రాజేశ్వర్,డి.సి. హెచ్.ఎస్ శ్రీధర్,సూపరెంట్ రాజయ్య,డి.సి.పి.ఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత,కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 17. (నినాదం): నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. రూ. 8.10 కోట్లతో 5.38 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించి అది,కారులతో సమీక్ష నిర్వహించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్య నారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుకు సత్యం చంద్రకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, ఆఫీస్ సెక్రటరీ రాచకొండ సాగర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి వేడుకలు



నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో సోమవారం సాయంత్రం యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్, నిర్మల్, ముధోల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్‌లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా పట్టణం లోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ర్యాలీ ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గమధ్యంలోని వివేక్ చౌక్‌లో గల స్వామీ వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహికంగా జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకొని యూనిటీ మార్చ్ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వివరించారు. అనేక రాజ్యాలుగా ఉన్న మన దేశాన్ని మొత్తం ఏకం చేశారని వివరించారు. నిజాం రాజ్యాన్ని కూడా హైదరాబాదులో స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ పటేల్ అని తెలిపారు.

## మాజీ మావోయిస్టుకు

### కంటి చికిత్స అందించిన పోలీసులు



చెన్నూరు నవంబర్ 17 (నినాదం): కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారేపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న,కు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆధ్వర్యంలో కంటి చికిత్స చేయించారు భార్యతో కలిసి గత కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, తెలంగాణ పోలీసులు ముందుంటున్నారు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని మావోయిస్టు జీవితంపై విరక్తి పుట్టి లొంగిపోయిరు ఆ మాజీ మావోయిస్టు కు పోలీస్ శాఖ తరుపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి సహాయం, సమస్య ఉన్న అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆత్రం లచ్చన్న కు కంటి చికిత్స ను మంచిర్యాల లోని పవన్ ఆప్టికల్స్ ద్వారా ఉచితంగా కంటి చికిత్స చేయించడం జరిగింది.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 17(నినాదం): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో జాతీయ నిర్మాణ రంగ అకాడమీలో జిల్లాకు చెందిన 23 మంది భవన నిర్మాణ కార్మికులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, భవన నిర్మాణ కార్మికుల కొరత ఉందని తెలిపారు. జాతీయ నిర్మాణ రంగ అకాడమీలో శిక్షణ పొందడం ద్వారా ఇండ్ల నిర్మాణంలో నైపుణ్యంతో పనులను వేగవంతం చేయవచ్చని, మరింత ఉపాధి అవకాశాన్ని కల్పించుకోవచ్చని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, గృహ నిర్మాణ శాఖ పి. డి. ప్రకాష్ రావు, అధికారులు, శిక్షణ పొందిన కార్మికులు పాల్గొన్నారు.

# 'నినాదం' చూసి.. మిస్ యూజ్ చేసి..

## ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లై డిటి, సిబ్బంది..

### డీలర్‌ను రూ 30వేలు డిమాండ్

*'నినాదం' సమాచారాన్ని స్వార్థానికి వాడుకున్న ఓ అధికారిని తన వక్రబుద్ధి ప్రమాదంలో పడేసింది. పత్రికలో వచ్చిన వరుస కథనాలను ఆసరాగా చేసుకుని పైసలు దండుకోవాలనుకున్న సదరు అధికారులు ఏసీబీకి చిక్కి జైలు పాలయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం,ఇల్లందులో జరిగిన ఈ ఘటన స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.*

*– ఇల్లందు, నవంబర్ 17(నినాదం)*



ఏసీబీకి పట్టుబడిన సివిల్ సప్లై డీటీ, సిబ్బంది

### వివరాలివి.....

భద్రాద్రి జిల్లా ఎసిబి డిఎస్పి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందులో డీలర్లే దళారులంటూ గతవారం రోజులుగా 'నినాదం' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. సదరు ఈ కథనాలను ఆసరాగా చేసుకొని సివిల్ సప్లై డిటి యాకూబ్ పాషా రేషన్ దుకాణాల తనిఖీకి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ పలు అవకతవకలు, రేషన్ బియ్యం లో హెచ్చుతగ్గులు గుర్తించి కేసు నమోదు చేయకుండా వారిని రూ 30 వేలు డిమాండ్ చేశారు. కాగా అంత ఇచ్చుకోలేక విధిలేని స్థితిలో ఏసీబీని ఆశ్రయించారు. చివరగా నినాదం కథనాలను సొమ్ము చేసుకునే క్రమంలో సివిల్ సప్లై డీటీ యాకూబ్ ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ సందర్భంగా నినాదం వరుస కథనాల అంశాన్ని సైతం ఏసీబీ అధికారి ప్రశంసించారు. ఏ ప్రభుత్వాధికారైన పనుల నిమిత్తం వచ్చే బాధితుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తే ఫోన్ ద్వారా కాని, స్వయంగా గాని తమకు ఫిర్యాదు చేయాలని, చేసిన వారి విషయాలను గోప్యంగా ఉంచుతామన్నారు.




నినాదం దినపత్రికలో వచ్చిన కథనాలు

### జరిగిందిలా....

మండలంలో రేషన్ షాపు నిర్వహిస్తున్నఓ గిరిజన డీలర్ వద్దకు డిటి యాకూబ్ భాషతోపాటు టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. వీరి తనిఖీల్లో సదర్ డీలర్ వద్ద బియ్యం నిల్వల్లో తేడాలు ఉండటంతో కేసు నమోదు చేస్తామని , అలా చేయకుండా ఉండాలంటే రూ 30 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు.గత వారం రోజులుగా డీలర్ ను టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ ఫోన్ ద్వారా డిమాం డ్ చేస్తున్నారు. తన వద్ద అంత నగదు లేదన్నా వినలేదు. అయినా వినకపోవడంతో ఈ విషయాన్ని డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడైన పోతు శబరీష్ కి తెలియజేశారు. ఆయన సైతం అధికారులు అడిగినంత ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పడంతో బాధితురాలు చేసేదేం లేక ఏసిబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో బాధితురాలు, అధికారులు అడిగిన రూ 30 వేలను ఇచ్చేందుకు జ్వరంబ సెంటర్లోని రేషన్ డీలర్ అధ్యక్షుడు శబరిష్ సెల్ పాయింట్ వద్దకి వెళ్లి ఈ నగదును ఇస్తున్న క్రమంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రతి దుకాణం నుండి నెలవారి మామూళ్లు సైతం వసూలు చేస్తుంటాడని,ఆ తరహా ఫిర్యాదులకు సైతం అనేకం ఉన్నాయని పలువురు తెలిపారు.

### గత చరిత్రా అవినీతిమయమే....

ఇల్లందు సివిల్ సప్లై డిటీ గా విధులు నిర్వహిస్తున్న యాకూబ్ పాషా గత చరిత్ర మొత్తం అవినీతిమయమేనని ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లో ఆర్ఐయుగా పనిచేస్తున్న క్రమంలో ఓ డాక్టర్ వద్ద నుంచి రూ 30 వేలు డిమాండ్ చేస్తూ ఏసీబీకి పట్టుబడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు ట్రైల్ లో ఉందన్నారు. ఈ క్రమంలో సివిల్ సప్లై డ్యూటీగా ఇల్లందులో పనిచేస్తున్న పాషా గిరిజన డీలర్ నుంచి రూ 30 వేలు డిమాండ్ చేస్తూ మరోసారి పట్టుబడ్డారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తంలో ఇతని పై ఉన్నన్ని ఫిర్యాదులు ఏ అధికారిపైనా లేవని స్పష్టంచేసారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలను రాష్ట్రంలోనే అభివృద్ధిలో ప్రథమస్థానంలో ఉంచుతాం

### మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 17 (నినాదం):** మిర్యాలగూడ నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టులో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు .రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని,తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్‌కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు.

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్– విజయవాడ రహదారని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్– చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్ని పురగతిలో ఉన్నాయని ,నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు . ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వేగంగా పరిష్కరించండి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 17 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహ, సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణికి మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణిలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సైతం పాల్గొని పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

## గోవాలో 20న

## అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

### ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం



ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుందేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కరాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.

## హీరోగా రమేశ్ బాబు తనయుడు



ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అజయ్ భూపతి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, సినిమా నుంచి మరో ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. కొద్ది రోజులుగా ఆమె నటిస్తుందంటూ ప్రచారం జరుగుతుండగా, సోమవారం విడుదలైన పోస్టర్‌తో దీనికి అధికారిక క్లారిటీ వచ్చింది. 'ఏః4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. బాలీవుడ్‌లో రషా అరంగేట్రం చేసియగా, అప్పుడు 'ఆజాద్' సినిమాలో ఒకే ఒక్క స్పెషల్ సాంగ్‌తోనే ఆమె ఓవర్‌నైట్ స్టార్ అయింది. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్‌మెంట్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. జయకృష్ణ ఘట్టమనేనిని న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. తిరుపతి ? చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ కూడా ఈ విషయాన్నే స్పష్టం చేసింది. ఈ చిత్రం తెలుగు సినిమాల్లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేసేలా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. 'రాజకుమారుడు'తో మహేష్ బాబును హీరోగా పరిచయం చేసిన అశ్వినీదత్, ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరోను కూడా పరిచయం చేయడం విశేషం. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని మూవీ వర్గాలు చెబుతున్నాయి.

## శివవైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్



అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది.. మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున.ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## డిసెంబర్ 25న దండోరా



విలక్షణ నటులు శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'దండోరా' . రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఉదయం ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే పక్కా తెలంగాణ మాండలికంలో వ్యంగ్యంగా తెరకెక్కించిన చిత్రంగా తెలుస్తోందగా, ముఖ్యంగా నాలుగు పుస్తకాలు చదివి లోకమంతా తెలిసినోడి లెక్క మాట్లాడకు... నీకు తెలియని లోకం ఇంకోటి ఉంది అంటూ సాగే డైలాగులు, సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మీరూ ఓ లుక్కేయండి. గతంలో నేషనల్ అవార్డ్ దక్కించుకున్న చిత్రం 'కలర్ ఫోటో',ఆపై నవ్వులు పూయించిన 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ 'దండోరా' చిత్రాన్ని నిర్మించారు. మురళీ కాంత్ దర్శకత్వం వహించాడు. మార్క్ కె. రాబిన్ సంగీతం అందించాడు.



## తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

*- నటి అదితిరావు హైదరీ*

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు.ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసరఇ-నీనిని-ఇ-బి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787